ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 31, జులై 2023 16 పేజీలు




## నిర్వాసితులు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి

-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

16వ పేజీలో...



# హమ్మయ్య..

## శాంతించిన గోదారమ్మ


- మూడవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- కొనసాగుతున్న ద్వితీయ ప్రమాద హెచ్చరిక
- మూతబడుతున్న గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల గేట్లు
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం, ప్రజలు
- కొనసాగుతున్న రహదారుల జలదిగ్బంధం
- పునరావాసాల్లో తలదాచుకుంటున్న వేలాది నిర్వాసితులు
- కొనసాగుతున్న ప్రజాప్రతినిధుల పరామర్శలు
- రోడ్డు మార్గాల పక్కనే దహన సంస్కారాలు
- నేటికీ వరద బాధితులకు ప్రకటించని ఆర్థిక సహాయం
- వేలాది ఎకరాల్లో పంట నష్టం ...
- ఆందోళనలో రైతాంగం
- పునరావాస కేంద్రాలు, వరదల విపత్తులపై సమాచారం ఇవ్వడంలో విఫలమైన అధికార యంత్రాంగం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి ఉప్పొంగి జలప్రళయం సృష్టించి శనివారం అర్ధరాత్రి 2 గంటలకు 56.1 అడుగుల ఎత్తుకు చేరుకుని అక్కడి నుండి క్రమక్రమంగా తగ్గుతూ శాంతించి ఆదివారం రాత్రి 8 గంటలకు 50 అడుగుల కు చేరుకుని ప్రవహిస్తుంది. దీనితో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గోదావరి 52.6 అడుగులకు చేరుకోగానే మూడవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉన్నది. నేటి రాత్రి 10 గంటలకు రెండవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ జరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

2 లో..









## కార్పొరేట్లు ఫ్యాక్టరీ పెట్టేదెప్పుడు?

2 లో..

- పామాయిల్ రంగంలో ఈ డ్రామాలెన్నాళ్ళు
- తెలంగాణా ఖజానాకి ఏటా రూ.కోట్ల నష్టం
- హార్టికల్చర్ వారు అడిగినపుడల్లా హడావిడి చేస్తారు
- ఏమీ చేయలేక చేతులెత్తేస్తున్న ఆయిల్‌ఫెడ్

అశ్వారావు పేట-ప్రభాతవార్త

నాలుగేళ్ళ క్రితమనుకుంటాను..., తెలంగాణా ఉద్యానవనశాఖ కమిషనర్, కొందరు కార్పొరేట్ కంపెనీలతో హైద్రాబాద్‌లో అత్యవసర సమావేశం పెట్టి.,పామాయిల్ ఫ్యాక్టరీలను స్థాపించకుంటే.,వారికిచ్చిన ఏరియాని రద్దు చేస్తామని తీవ్రస్థాయిలోనే హెచ్చరించారు. ఇంతకీ విషయమేమంటే, "ఆయిల్‌పాం సాగుచేసుకోడానికి" మన తెలంగాణా భూభాగంలోనూ కొంత ప్రాంతాన్ని ఆ ప్రైవేటు కంపెనీలకు కేటాయించారు. ఐతే ఇక్కడ షరతులేమంటే.,ఎవరైతే ఇలా ఏరియాని పొందారో.,వారంతా కూడా పంట విస్తీర్ణం 5000 ఎకరాలు కాగానే విధిగా ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించాలి. ఇవి తెలంగాణా భూభాగంమీదనే ఉండాలి. ఎఫ్ఎఫ్‌బిని ఇక్కడే గానుగ ఆడి తద్వారా వచ్చే సమస్త ఇన్‌పుట్స్ సంబంధిత ఆర్థిక లావాదేవీలన్నీ తెలంగాణా సర్కార్ జమాఖర్చుల కిందనే పూర్తికావాలి. ఈ ఒప్పందాలు ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌లోనివి. ఇవి రెండుగా విడిపోయి కూడా రెండుదశాబ్దాల కాలం సమీపిస్తున్నది.



## వరద బాధితుల పట్ల కేసీఆర్ నిర్లక్ష్య ధోరణి వీడాలి

బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి

16వ పేజీలో...



## గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపని రాష్ట్ర ప్రభుత్వం

-మాజీ పీసీసీ అధ్యక్షులు వీ.హనుమంతరావు




# హమ్మయ్యా..

**(మొదటి పేజీ తరువాయి..)**

గోదావరి బేసిన్‌లోని ఉపనదులు శాంతించి సాధారణ స్థాయికి చేరుకోవడంతో కొంత మేరకు గేట్లు మూసేసినట్లు సమాచారం. దీనితో గోదావరి ఎగువ భాగం నుండి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో భద్రాచలం వద్ద క్రమక్రమంగా వరద ఉధృతి తగ్గి నేటి ఉదయానికి సాధారణ స్థాయికి చేరుకుంటుందని అధికారులు తెలియజేశారు. గోదావరి వరద తగ్గుముఖం పట్టినప్పటికి జాతీయ రహదారులు జలదిగ్భంధంలోనే కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో జాతీయ రహదారులపై వరద నీరు చేరడంతో వేలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. నేటి ఉదయానికి రహదారులపై వరద నీరు తొలగిపోవచ్చునని, రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి ఉధృతితో ముంపుకు గురైన, గురవుతాయని ముందస్తు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలకు తరలించిన నిర్వాసితులను గోదావరి సాధారణ స్థాయికి వచ్చి పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో నిర్వహించేంతవరకు నివాసాలకు చేరవద్దని పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**-కొనసాగుతున్న ప్రజాప్రతినిధుల పరామర్శలు**

వరద ముంపుకు గురై సుమారు జిల్లా వ్యాప్తంగా 12వేల మంది నిర్వాసితులు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. అట్టి పునరావాస కేంద్రాల వద్దకు వెళ్ళి ప్రజాప్రతినిధులు, బాధితులను పరామర్శిస్తూ భరోసా కల్పిస్తున్నారు. అధికార పక్షం ప్రజాప్రతినిధులు ప్రభుత్వం మీ కష్టాలను అర్ధం చేసుకుని మీకు తగిన న్యాయం చేస్తుంది. మీ వెంట మేము ఉన్నాం .. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు, స్థానిక ఎమ్మెల్యే పునరావాస కేంద్రాలను గోదావరి ముంపు ప్రాంతాలను పరిశీలిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ బాధితుల తరుపున ముందుండి పోరాడతానని, మీ కష్టాల్లో మేము పాలుపంచుకుంటామని భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఆదివారం మాజీ టీపీసీసీ



అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీ.హనుమంతరావు స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పార్టీ నాయకులతో కలిసి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అందుతున్న మౌళిక వసతులపై విమర్శలు కురిపిస్తూ నాణ్యమైన భోజనం అందించలేకపోతుందని, ప్రభుత్వ అధికారులను విమర్శించారు. అదేవిధంగా బిజేపీ సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలైన కరకట్ట, స్లూయిస్‌లను పరిశీలించి పునరావాస కేంద్రాలను సందర్శించి నిర్వాసితులకు భరోసా కల్పించారు.

**-రోడ్డు మార్గాల పక్కనే నిర్వహిస్తున్న దహనసంస్కారాలు**

గోదావరి వరదల సమయంలో భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లో వైకుంఠదామాలు వరద ముంపుకు గురవుతూ ఉంటాయి. ఈ సమయంలో మృతిచెందిన మృతదేహాలకు దహన సంస్కరాలు నిర్వహించడం కత్తిమీద సాముగా మారింది. వేరే మార్గం లేక దహన సంస్కరాలను రోడ్డు మార్గాల పక్కనే నిర్వహిస్తూ ఉంటారు. ఇది ప్రతి సంవత్సరం ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి. ఆదివారం బూర్గంపహాడ్‌కు చెందిన ముదిగొండ తిరుపతమ్మ అనే వృద్ధురాలు మరణించడంతో బూర్గంపహాడ్ రహదారి పక్కనే దహన సంస్కారాలు నిర్వహించారు. ఇట్టి దహన సంస్కారాలు చూసైనా ఇక్కడి ప్రాంత వాసుల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో పాలకులు అర్ధం చేసుకోవాలని, ఇట్టి వరదల నుండి శాశ్వత పరిష్కారాలను చూపించాలని ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

**-నేటికి వరద బాధితులకు ప్రకటించని ఆర్ధిక సహాయం**

వరదలకు సర్వం కోల్పోయిన నిర్వాసితులకు



పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన భోజన వసతి తప్ప నేటి వరకు ఎటువంటి ఆర్ధిక సహాయం ప్రభుత్వం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వరద ముంపుకు గురై ఇటువంటి రోజువారీ కూలీ పనులు లేకపోవడం, నిర్వాసితులు ఇంటికి చేరుకుని పూర్తి స్థాయిలో శుభ్రం చేసుకోవడానికి అవసరం అయిన ఆర్ధిక సహాయం ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించకపోవడంపై నిర్వాసితులు ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షాలు ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.25వేల ఆర్ధిక సహాయం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వరద బాధిత ప్రజలకు ఆర్ధిక సహాయం అందించడంలో ముందుండే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన వారికి ఇంతవరకు ఆర్ధిక సహాయం ప్రకటించకపోవడంపై నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-వేలాది ఎకరాల్లో పంట నష్టం ... ఆందోళనలో రైతాంగం**

గత 10 రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు, గోదావరి జల ప్రళయానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. పత్తి, వరి, పంటలు మొక్క దశలో దెబ్బతినగా మిర్చి నారుమల్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాణిజ్య పంటలు వందలాది ఎకరాలు పూర్తిగా నాశనమయ్యాయి. వ్యవసాయం ప్రారంభ దశలోనే వేలాది రూపాయలు వెచ్చించి వ్యవసాయం చేస్తూంటే ఒక పక్కన వరుణదేవుడు మరో పక్కన గోదావరమ్మ వచ్చి పూర్తిగా ముంచేశాయని, ఇప్పుడు పెట్టుబడి పెట్టుకోవడానికి రూ.1 చేతిలో లేని పరిస్థితని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్ధిక సహాయం ప్రకటించకపోవడం, అసలు వస్తుందో .. రాదో అనే ఆవేదనలో రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. రైతు సంఘాలు తక్షణమే రైతుల యొక్క పంట నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపి ఆర్ధిక సహాయం అందించాలని కోరుతున్నాయి.

**-పునరావాస కేంద్రాలు, వరదల విపత్తులపై సమాచారం ఇవ్వడంలో విఫలమైన అధికార యంత్రాంగం**

గత మూడు రోజుల నుండి గోదావరి ఉప్పొంగి ఉగ్రరూపం దాల్చి భద్రాచలం, పినపాక నియోజకవర్గాల ప్రజలు కంటి కనుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ భయం గుప్పిట్లో బ్రతుకుతుంటే వరదలపై పూర్తి స్థాయి సమాచారం అందించడంలో అదికారులు విఫలమయ్యారని ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. గత రెండు రోజుల నుండి కనీసం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎంత మంది నిర్వాసితులు పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ఎటువంటి సౌకర్యాలు అందిస్తున్నారు. వరదల వలన జరిగిన నష్టం అంచనాలను తెలియజేయడంలోను, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న పారిశుధ్య కార్యక్రమాలను తెలియజేయడంలోను, అధికారులు గోప్యతను ప్రదర్శిస్తున్నారని, దీని వెనుక ఆంతర్యమేమిటని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ రోజు వరకు పునరావాస కేంద్రాల్లో ఎన్ని కుటుంబాలు, ఎంత మంది నిర్వాసితులు తలదాచుకుంటున్నాయో వాటి వివరాలు అసలు ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్నాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గోదావరి కరకట్టపై స్లూయిస్‌ల వద్ద సమర్ధవంతమైన మోటార్‌లు ఏర్పాటు చేయకపోవడం వలనే రామాలయం ఉత్తరభాగం ముంపు గురయ్యిందని స్థానిక ఎమ్మెల్యే అధికారుల నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడుతుండగా, సరైన సమయంలో పునరావాస కేంద్రాల్లోని నిర్వాసితులకు భోజనం సదుపాయం కల్పించలేకపోతున్నారని వామపక్షాలు అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తూ ఆందోళన చేపడుతున్నాయి. గత సంవత్సరం వరదల్లో ప్రతి సమాచారం పత్రికా ముఖంగా తెలియజేస్తూ వచ్చిన అధికార యంత్రాంగం ఈ సంవత్సరం ఆ దిశగా అడుగులు వేయకపోవడంపై జర్నలిస్టు సంఘాలు తప్పుబడుతున్నాయి.

# కార్పొరేట్లు ఫ్యాక్టరీ పెట్టేదెప్పుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

కానీ ఆనాటి నుంచీ ఈ విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఆ కంపెనీలు గానుగ మిల్లులు పెట్టలేదు. అదిగో ఇదిగో అంటూ కాలం గడపుతున్నారు. ఈ అంశం ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించినది. ఓ ప్రైవేటు సంస్థకు తాజా గణాంకాల ప్రకారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 3155, ఖమ్మంలో 1500 ఎకరాలు వెరసి ఈ రెండు జిల్లాల్లోని మొత్తం 9 మండలాల పరిధిలో 4655 ఎకరాలను కేటాయించారు. ఈ తోటల్లో ఉత్పత్తులు ఎప్పుడో మొదలయ్యాయి. కానీ ప్రాసెసింగ్ యూనిట్ మాత్రం ఇప్పటికీ పెట్టలేదు. ఇదే క్రమంలో ఆ మధ్యన హార్టికల్చర్ వారు ఆ కంపెనీ నిర్లక్ష్యంమీద ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లారేపాటికి ఇంకేముంది అతి త్వరలో ఈ కార్యం నెరవేరుస్తామన్నారు. ఈ రోజుకీ అది జరగలేదు. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కూడా కొన్ని జిల్లాల్లో వీరికి ఏరియాని తాజాగా ఇచ్చింది. ఆ ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు పెట్టడానికి కూడా వారు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎందుకంటే వారికి ఆ ప్రాంతాల్లో ఫ్యాక్టరీ పెట్టడం మినహా మరో దారి లేదు. ఎందుకంటే ఆ దరిదాపుల్లో ఎక్కడా వారికి కంపెనీలు లేవుకాబట్టి. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో మాత్రం యూనిట్ లేకుండా, ఈ తెలంగాణా భూభాగంలో పండిన ముడిపామాయిల్‌ని పొరుగునే ఆంధ్రాలో ఉన్న వారి యూనిట్లకు రవాణా చేసుకుని ప్రాసెస్ చేస్తున్నారు.

**దీనివల్ల మన ఖజానా నష్టపోతున్నది :**

ఇలా చేయడం మూలంగా తెలంగాణా ప్రభుత్వ సబ్సిడీలతో పండిన ముడి పామాయిల్ ప్రయోజనాలు ఆంధ్రా సర్కార్‌కి పోతున్నాయి. తోటలు మన భూభాగంలో ఉంటాయి. ఈ చెట్లకు కాసే పామాయిల్ గెలలను ఆంధ్రాలోని యూనిట్లలో గానుగ ఆడతారు. దీంతో జిఎస్‌టి ని మనం కోల్పోతున్నాం కదా. 5 శాతం జిఎస్‌టి సర్కార్‌కి దక్కాల్సి ఉండగా, సాలీనా 50వేల టన్నుల ఎఫ్‌ఎఫ్‌బి ప్రాసెస్ చూసుకున్నా కనిష్ఠంగా తెలంగాణా ఏర్పడ్డాక ఇప్పటిదాకా రూ.4 కోట్లకు పైగానే నష్టం వచ్చినట్లు చెబుతున్నారు సంబంధిత నిపుణులు. సరే ఈ గణాంకాలు అటు ఇటుగా ఉండొచ్చు. అది వేరేవిషయం. కానీ ఎంతయినా పోయినట్లే కదా. మన భూభాగంలో వారి వాహనాలతో ఎఫ్‌ఎఫ్‌బి ని రవాణా చేస్తున్నప్పుడు,



అసలు ఆ సరుకు మన ఫెడరేషన్‌దా లేక నిజంగా కార్పొరేట్‌లదా అనేది కూడా సందిగ్ధంగా ఉంటున్నది. దీనివల్ల కూడా అక్రమ రవాణాకు గతంలో ఆస్కారమేర్పడింది. ఇప్పుడు కూడా జరగదని గ్యారంటీ లేదు. ఇది మరొక సమస్య. ఇకపోతే తెలంగాణాలోని పశ్చిమతెలంగాణా ప్రాంతంలో కూడా ఇదే కంపెనీకి 4700 ఎకరాలను కొత్తగా ఇచ్చారు. ఇందాక చెప్పుకున్నట్లు అక్కడ ఎలాగూ ఫ్యాక్టరీ పెట్టక తప్పదు. అందుకని ఉమ్మడి ఖమ్మంలో ఆపేయడం కూడా కుదరదు కదా. ఇక్కడ ఉత్పత్తులను కొత్తగా నిర్మించబోయే ఆ ఫ్యాక్టరీలకు తరలించుకుందామని ఆ కార్పొరేట్ల వారు ఏదైనా ఆలోచనలో ఉండిఉండవచ్చు. కానీ ఈ రెండు పాయింట్లమధ్యన చాలా దూరం ఉంటుంది. అంత దూరం ఈ పచ్చిసరుకుని రవాణా చేయరుకూడా. మరి ఈ పరిస్థితి ఇలానే ఉంటే.,ఏవో సాకులు చెబుతూ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని వాయిదా వేస్తూ దశాబ్దాలు గడిపేస్తుంటే.,నష్టం ఏఏటికాయేడు తడిసి మోపెడవుతుంది. ఇక్కడ ఆసక్తికర అంశం ఏమంటే.,తెలంగాణా నూనెగింజల సమాఖ్య కూడా ఈ విషయంలో చాలా బాధపడుతున్నది. అనేకమార్లు స్పందించింది కూడా. కానీ ప్రభుత్వంలోని పెద్దల సహకారం లేనిదే ఇది సాధ్యం కాదు. వారి ఆశీస్సులు ప్రైవేటుకి దండిగా ఉన్నంతకాలం, ఫెడరేషన్‌లు ఏం చేయగలవు. గుడ్లప్పగించి చూడ్డం తప్ప. ఏమో ఇదే ఏడాది జనవరి లో కూడా యూనిట్ పెడతామని ప్రకటనలు గుప్పించారు. అందుకు స్థల సమీకరణ కూడా జరిగింది సుమీ. అందులోనేమో ఇప్పుడు నర్సరీ పెట్టారని తెలుస్తున్నది. సరే నర్సరీ పెడితే ఫ్యాక్టరీ పెట్టకూడదా ఏం ? అని నొసలు చిట్లించేవారున్నట్లే.,ఆ ఉద్దేశ్యముంటే ఈ మొక్కల పెంపకమేమిటి మధ్యలో.,అని ముక్తాయించేవారూ లేకపోలేదు.

## రాజేష్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో 53వ డివిజన్‌లో టీచర్ రాజేష్ గుండెపోటుతో మరణించడంతో నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా, పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు, మంత్రి పీఏ రవికిరణ్ ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## సాయిగణేష్‌నగర్ వాసవిక్లబ్ కోశాధికారి విశ్వనాధంకు సన్మానం

ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త ::



ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం గత 6 నెలలుగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి రోజూ పూజ చేస్తున్న సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ కోశాధికారి బిజ్జల విశ్వనాధంకు ఆదివారం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి దేవకి శ్రీనివాస్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఆర్యవైశ్యులు ఓంకార్, పుల్లారావు, ప్రసాద్, భిక్షమయ్య, రంగారావు, దివాకర్, మృత్యుంజయ్, కడివేంది శ్రీనివాస్‌రావులు అభినందించారు.

# డబల్స్.....ట్రబుల్స్ లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు

### బాధితులకు భరోసా ఇచ్చిన డా. మట్టా

*సత్తుపల్లి, జూలై 30, ప్రభాతవార్త:*

డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేంత వరకు ఒక బాధ. వచ్చి గృహ ప్రవేశ అనంతరం లబ్ది దారులకు మరో బాధ. ఇటీవల తెంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు నిర్మించి ఇచ్చినటువంటి డబుల్ బెడ్ రూం ఇండ్లు హుంగూ ఆర్భాటంతో లబ్ది దారులతో కొత్త ఇళ్లలోకి గృహ ప్రవేశం చేయించారు. ప్రవేశ అనంతరం వారికి మళ్లీ పాత కష్టాలే మొదలైయ్యాయని లబోదిబోమంటున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటి పరిధిలోని జేవీఆర్ పార్కు ఎదురుగా 96 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించింది. పేదల కళ సాకారం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్ రూమ్‌ల పథకం అధికారుల పర్యవేక్షణ లోపమో ... ? కాంట్రాక్టర్ యొక్క స్వార్ధమో వెలసి లబ్దిదారులకు ట్రబుల్‌గా మారింది. గత వారం రోజులుగా కురిసిన వర్షాల ప్రభావంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పై నుంచి కురుస్తూ గోడలు చెమ్మ చేరి గోడలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడం, కొన్ని కొన్ని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడం, కనీస మౌలిక సదుపాయాలు విద్యుత్, తాగునీరు పుష్కలంగా లేకపోవడంతో లబ్దిదారులు నానా అవస్థలు పడాల్సి వస్తుందని డబుల్ బెడ్ పరిశీలనకు వెళ్లిన డా. మట్టా దయానంద్‌తో బాధితులు చెప్పడం జరిగింది. కిందనే విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల పిల్లలకుగానీ, పెద్దలకు గాని విద్యుత్ భారీన పడే అవకాశం ఉందని, మా బాధలు పట్టించుకోవాలని లబ్దిదారులు డా. మట్టాకు దృష్టికి తీసుకొచ్చారు. వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ నిర్మించి ఇచ్చిన ఇళ్లు కదా అని ఎంతో సంతోషంతో గృహ ప్రవేశాలు చేశాము తప్ప ఇళ్లలోకి ప్రవేశించిన తరువాత ఈ డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాల తీరు ఈ వారం రోజులు కురిసిన వర్షాలతో ఈ ఇండ్ల గట్టితనమెంతో తేటతెల్లమైందని బాధితులు డా. మట్టాకు వివరించారు. పేదల పార్టీ కాంగ్రెస్ అని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని డా. మట్టా బరోషా ఇచ్చారు. ఆయన వెంట ఐఎన్‌టియూసీ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, కిష్టారం ఉప సర్పంచ్ కొలిపినేని ధనుంజయ్, దొడ్డా శ్రీనివాసరావు, కమల్ పాషా, మౌలానా, షేక్ రఫీ,వంగరి రాకేష్, మట్టా చెన్నారావు, గరికపాటి జీవన్, మల్లూరి ధిలీప్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

### స్వాతంత్ర్య సమరయోదుడు నంగయ్య మృతి

*ఖమ్మం (రూరల్), జూలై 30, ప్రభాతవార్త :*

ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోదుడు, సీసీఐ గ్రామ శాఖ సీనియర్ నాయకులు సంగయ్య ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన మృతివార్త తెలియగానే సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌లతో కలిసి ఆయన భౌతికాయం పై పూలమాలలు, సీపీఐ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా నాయకులు పోటు పూర్ణచందరావు, ఖమ్మం రూరల్ మండల జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, అప్పారావు, వెంకటరమణ, చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, మల్లయ్య, బాబు, శ్రీను, సీపీఐ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్‌రావు, వెంపటి వెంకటసురేందర్, ఏఐఎస్ఎఫన ఉపేందర్, ఉప్పలయ్య, రవి, మహేష్, లక్ష్మణ్, తిరుపయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పునరావాస కేంద్రాలను సందర్శించిన జడ్పీటీసీ శ్రీలత



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

రెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల, బూర్గంపహాడ్ కస్తూరిభ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత సందర్శించి, వరద బాధితులకు దగ్గరుండి ప్రజలకు భోజనాలు వడ్డించి, వారితో కలిసి భోజనం రుచి చూసారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి యోగ క్షేమలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. నీటి ఉధృతి తగ్గుముఖం అవుతుంది కాబట్టి అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పారు. ప్రజలందరూ వారి నివాసలకు వెళ్ళే వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు



సూచించారు. అంటూ వ్యాధులు, జ్వరాలు రాకుండా నీట మునిగిన ప్రాంతాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిక్షణం ప్రజలకు తోడుగా ఉంటామని, అందరూ క్షేమంగా వారి వారి నివాసలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ మస్తాన్ వళీకి ' డాక్టరేట్ ' ఇచ్చిన ఆర్.యు

*సత్తుపల్లి, జూలై 30, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెద్ద పాకలగూడెం గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పఠాన్ బషీర్ (లేటు),మహబూబీ దంపతుల కుమారుడు పఠాన్ మస్తాన్ వళీకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ విశ్వద్యాలయం (కర్నూల్) ప్రతిష్టాత్మకమైనటువంటి డాక్టరేట్ బిరుదును ప్రకటించింది. పేద కుటుంబానికి చెందిన మస్తాన్ వళీకి ఈ బృహోత్తరమైన డాక్టరేట్‌ను రాయల సీమ విశ్వవిద్యాలయం ప్రకటించడంతో పెద పాకలగూడెం వాసులలో ఆందనోత్స వాలు వెల్లివిరిశాయి. స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ (ఎస్ఐఈటి ) ప్రొఫెసర్ డా. రవి కాంత్‌రావు పర్యవేక్షణలో ఎడ్యుకేషన్ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బిఈడి కళాశాలలో కంప్యూటర్ మరియు ఐసీటి విద్యను అమలు చే యడం అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను రాయలసీమ యూనివర్సిటి పఠాన్ మస్తాన్ వళీకి డాక్టరేట్ ప్రకటించింది. పఠాన్ మస్తాన్ వళీ వివిధ





విభాగాలలో మొత్తం 3 పీజీలు చేసిన నిరంతర విద్యార్ధి డి. ఈఎల్. ఈడి కళాశాలలో ప్రిన్సిపల్‌గా, బీఈడీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. తారా ఎ డ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్‌గా ఎంతో మంది విద్యార్ధినీ, విద్యార్ధులకు ఉన్నత చదువులకు ప్రస్తుతం సలహాలు,సహకారాలు అందిస్తున్నారు. సాధారణ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంభమైన తన విద్యా ప్రస్థానం బి. గంగారం ప్రభుత్వ పాఠశాలలో హైస్కూల్ విద్యను, సత్తుపల్లి బండి సోభనాచలం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఆనాటి ఎస్‌హెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉన్నత విద్య కోసం హైదరాబాదులో పేదరికం వల్ల ఓ పక్క పేపర్‌బాయ్‌గా, మరో పక్క సేల్స్ మెన్‌గా పని చేస్తూ పట్టు వదలని విక్రమార్కుడిలా ఉన్నత విద్యను పూర్తి చేశారు. ఎన్నో అవరోధాలను అధిగమించి పేదరికంలో జీవిస్తూ నిరంతరం శ్రమించి డాక్టరేట్ పట్టా పొంది మస్తాన్ వళీకి ప్రొఫెసర్‌లు, కుటుంబ సభ్యులు, పరిశోధకలు, స్నేహితులు, విద్యార్ధి మిత్రులు అభినందనలు తెలిపారు. ఈయనకు భార్య యాకూబ్ భేగం, కూతురు వాసియా షమీన్, కుమారుడు పఠాన్ ముభాషిర్ ఖాన్‌లు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వాహనాల్లో డీజిల్ చోరీ -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం ములకపాడు గ్రామాల్లో రాత్రిపూట పార్కింగ్ చేసి ఉంచిన పలు వాహనాల్లోని గుర్తు తెలియని దుండగులు డీజిల్‌ను చోరీ చేశారు. దీంతో బాదితులు దుమ్ముగూడెం పోలీసులకు ఆదివారం పిర్యాదు చేశారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మల్లోజు శివకుమార్, డీ.పాపారావు ములకపాడు గ్రామానికి చెందిన కే.బాలరాజులకు చెందిన వాహనాల్లో గుర్తు తెలియని దుండగులు ఆదివారం తెల్లవారుజామున డీజిల్‌ను చోరీ చేశారు. తెల్లవారుజామున ఉదయం 3 గంటల 23 నిమిషాలకు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్ బండిపై వచ్చి డీజిల్‌ను చోరీ చేసినట్లు పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

### -పునరావాసంలోని వరద బాధితులను పరామర్శించిన బీఎస్పీ నాయకులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఇటీవల వర్షాలు వరదల వల్ల పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న వరద బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు కంచర్ల సింహాద్రి డిమాండ్ చేశారు. మంగవాయిబాడువాలో పునరావాస కేంద్రాన్ని బీఎస్పీ నాయకులు ఆదివారం సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు పరివాహక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత సంవత్సరం ప్రభుత్వం వరద బాధితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామప్రజలకు సురక్షిత ప్రాంతాల్లో



ఇండ్లను నిర్మించి ప్యాకేజీని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

### పత్రిక ప్రకటన

**మల్లెల వెంకటరమణ, తండ్రి రామారావు, చిరునామా :- భద్రాచలం అను నేను భద్రాచలం స్థిర నివాసిని. నాకు భద్రాచలం పట్టణం నందు శాంతినగర్‌లో నెంబర్:-9-2-86/1** గల మూడు అంతస్తుల ఆర్‌సీసీ ఇల్లు కలదు. అట్టి ఇల్లు గ్రామపంచాయతీ రికార్డుల్లో నా పేరున రికార్డు కాబడి నేటి వరకు ఇంటిపన్ను చెల్లిస్తున్నాను. ప్రస్తుతం నేను కొన్ని వ్యక్తిగత కారణాల వలన తాత్కాలికంగా హైద్రాబాద్‌లో నివాసిస్తున్నాను. ఈ నేపథ్యంలో కొందరు పైన తెలిపిన ఇంటిని ఆక్రమించుకుని విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారు. అట్టి ఇంటికి నాకు తప్ప ఎవ్వరికి హక్కులు లేవు. కావున అట్టి ఇంటిని ఎవరైనను కొనుగోలు చేయటకు, లేదా కొనుగోలు చేసినా చెల్లనేరదని, ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం అయినది. ఇట్టి ఇంటికి ఎవరైనను కొనుగోలు చేసిన వారిపై నేను తీసుకుని సివిల్ క్రిమినల్ కేసులకు బాధ్యులగుదురు. కావున తెలియజేయడమైనది

భద్రాచలం,
తేదీ 30.07.2023

ఇట్లు
మల్లెల వెంకటరమణ
ఫోన్‌నెంబర్: 6301571237




# సిపిఎం 17వ జోన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న దాడులను హింసను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందనీ సిపిఎం 17వ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలనీలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు నెలలకుపైగా మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై, మహిళలపై దాడులు జరుగుతున్న ప్రధానమంత్రి నోరు మెదపకపోవడం, దారుణమని అన్నారు. పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలన్నీ మణిపూర్‌లో జరుగుతున్న దాడులపై చర్చ చేపట్టాలని కోరినప్పటికీ ప్రభుత్వం అంగీకరించకపోవడం దురదృష్టకరమని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అండతోనే మణిపూర్‌లో మత హింస జరుగుతోందని విమర్శించారు. మణిపూర్‌లో జరిగే దాడులను అరికట్టి సత్వరమే శాంతి నెలకొల్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు నాదెళ్ల లీలావతి, పార్టీ శాఖ కార్యదర్శులు డి.రామకృష్ణ, కనకశ్రీ, పార్టీ సీనియర్ సభ్యులు ఎం.ఝాన్సీ, బేగం సత్యావతి, హైమావతి, డేగల రాంబాబు, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రజక బజార్‌కి చెందిన ముదిగొండ బాలకృష్ణ తల్లి ముదిగొండ తిరుపతమ్మ(90) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఈ క్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు అయోధ్య, శాబిర్ పాషా పలువురు నాయకులు పరామర్శించారు. ఈ క్రమంలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద క్రమ, క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం శనివారం మధ్యాహ్నంకి 55 అడుగులకు చేరుకుంది. దీంతో మండల కేంద్రంలో రోడ్లు మొత్తం జలమయం అయ్యి, బూర్గంపమాడ్ మండల కేంద్రానికి దారులు మొత్తం మూసుకుపోయి గ్రామం జలదిగ్బంధంలో పడింది. ఈ క్రమంలో అంత్యక్రియలు చేసేందుకు వారి కుటుంబ సభ్యులకు గోదావరి వరదతో చిక్కేదురైంది. గ్రామం మొత్తం జలమయం అయ్యి కాలబెట్టెందుకు కట్టే, భూమి రెండు కరువయ్యాయి. దీంతో చేసేది ఏమి లేక గ్రామ యువకుల సహకారంతో అతి కష్టం మీద కట్టెలు పోగేసి మోరంపల్లి బంజర గ్రామానికి వెళ్లే మార్గంలోని పెద్ద మైరి సమీపంలో ప్రధాన రహదారి నేషనల్ హైవే ప్రక్కన చుట్టూ గోదావరి వరద ఉన్న అక్కడే దహన సంస్కారాలు నిర్వహించారు.



# గోదావరి వరదలో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలి

**-ముంపు గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలి: మచ్చ వెంకటేశ్వర్లు**

చర్ల ప్రభాతవార్త:



గోదావరి వరద వల్ల పంటలు నీటమునిగి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలని, ముంపు గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించి ముంపు లేని ప్రాంతంలో ఇంటి స్థలం ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సత్యనారాయణపురం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల అభివృద్ధిలో సిపిఎం కీలకపాత్ర పోషించిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సిపిఎం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, యలమంచిలి వంశీకృష్ణ, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా నాయకులు యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, మచ్చ రామారావు, పి.సమ్మక్క, తాటి నాగమణి, మడకం సీతయ్య, సోడి లక్ష్మినర్సు, గట్టుపల్లి కాంతయ్య, శ్యామల వెంకట్, కుర్సం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో ముంపు బాధితులకు భోజనం ఏర్పాటు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని సారపాక ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో సారపాకలో గోదావరి ముంపు బాధితులకు సుమారు 650 మందికి ఉదయం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతంలో ఉన్నటువంటి బాధితులకు అందర్నీ బిపిఎల్ స్కూల్‌లో వసతి ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రోటరీ క్లబ్ ఇన్ భద్ర వారు అక్కడ ఉన్న వారందరికీ రుచికరమైనటువంటి భోజనాలను, మంచి నీటిని వారు ఏర్పాటు చేశారు. వారే స్వయంగా వడ్డించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర అధ్యక్షుడు జెకె దాస్, శ్యామ్, కిరణ్, డివిఎం నాయుడు, చంగల్‌రావు, ప్రశాంత్, శివరామకృష్ణ, పి.శ్రీను, సతీష్ చంద్ర, నాగమల్లేశ్వరరావు, మనీష్ శర్మ, రోటరీ క్లబ్ సభ్యులు నీలి మురళి, యాల్ల కృష్ణ, పి.అరుణ్‌తేజ, శశిధర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలు రూ.1లక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీలకు రూ.1లక్ష ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించిందని, ఈ అవకావాన్ని మైనార్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ బాబాజీ తెలియపరిచారు. జూలై 21 నుండి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని, ఆగష్టు 14 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ లక్ష రూపాయల ఆర్థిక సహాయంనకు కులధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, తప్పక ఉండాలని సూచించారు. అలాగే పట్టణ ప్రాంతం వారు రూ.2లక్షల గ్రామీణ ప్రాంతం వారు రూ.1.5లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. వయస్సు పరిమితి 21 నుండి 55 ఏళ్ల లోపు వారు కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, ముస్లీం మైనార్టీ ఆర్థిక సహాకార సంస్థ ఇతర మైనార్టీలకు క్రిస్టియన్ మైనార్టీల నుండి సహాయం అందించనున్నట్లు తెలియజేశారు. ఈ మైనార్టీ పథకానికి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌వోబీఎంఎంఎస్, సీజీజీ, జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# ఏజెన్సీలో మెరిసిన ఆదివాసీ ఆణిముత్యం

**-ఐఐటీలో సీటు సాధించిన కొర్సా లక్ష్మి**

**-కాటాయిగూడెం గ్రామానికి చెందిన లక్ష్మిని అభినందించిన పలువురు గ్రామస్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నిరుపేద ఆదివాసీ కుటుంబంలో జన్మించి రెక్కాడితే కానీ డొక్కాడని ఆర్థిక పరిస్థితిలో ఉన్న కుటుంబంలో జన్మించిన ఒక నిరుపేద ఆదివాసీ విద్యార్థిని చదువుపై తనకున్న మక్కువతో 1వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే విద్యనభ్యసించి నేడు ఐఐటీలో సీటు సాధించడం పట్ల పలువురు ఆ విద్యార్థిని అభినందిస్తున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని కాటాయిగూడెం గ్రామానికి చెందిన కొర్సా కన్నయ్య శాంతమ్మల కుమార్తె అయిన కొర్సా లక్ష్మి ఐఐటీ (పాట్నా)లో సీటు సాధించింది. నిరుపేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన లక్ష్మి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని 6వ తరగతి నుండి ఇంటర్ వరకు భద్రాచలంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించింది. ఇటీవల జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ఎస్టీ కోటాలో 16వ ర్యాంకును సాధించింది. దీంతో ఆమెకు పాట్నాలోని ఐఐటీ సీటును పొందింది. ఏజెన్సీలోని నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యలో రాణిస్తున్న లక్ష్మిని పలువురు గ్రామస్తులు ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించారు. మరో రెండు రోజుల్లో ఐఐటీలో జాయిన్ అయ్యేందుకు లక్ష్మి పాట్నా వెళ్తుంది. చిన్ననాటి నుండి లక్ష్మి విద్యలో రాణిస్తుందని, చదువంటే ఎంతో మక్కువ అని అదే గ్రామానికి చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మికి తెలిపారు. మున్ముందు లక్ష్మి ఉన్నత స్థానాలను అదిరోహించాలని ఏజెన్సీకే మంచి పేరు తీసుకురావాలని ఆ గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కల్లూరి వెంకటరమణ, కోడి విజయలక్ష్మి, కల్లూరి జానకి, పలువురు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు చిన్నఅరుణాచల క్షేత్రం చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచల క్షేత్ర వ్యవస్థాపకులు శివనాగస్వామి ఆధ్వర్యంలో గోదావరి వరద బాధిత కుటుంబాలకు ఆదివారం ఆహారాన్ని అందించారు. తూర్పుగోదావరి జిల్లా టేకులబోరు పైడిగూడెం గ్రామంలో సుమారు 200ల బాధిత కుటుంబాలకు ఆహార పొట్లాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు రవి, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో డాక్టరేట్‌లు...

- ఏఅర్హతలు లేకున్నా కాసులుంటే చాలు డాక్టరైపోవచ్చు- మధిర కేంద్రంగా పుట్టగొడుగుల్లా అవార్డుల 'కొనుగోళ్ళు'

## -'గౌరవానికి' విలువలు లేకుండా పోతున్న దుస్థితి

*మధిర,జూలై30ప్రభాతవార్త*







చీపురుపుల్ల అగ్గిపుల్ల కాదేది కవితకనర్హం అంటూ కవిపుంగవులు సామాజహితం కోసం తమ అనుభవాన్ని మేధస్సును అక్షరరూపం గా మలిస్తే దానికో అర్ధం పరమార్ధం. ఇందుకు భిన్నమైన పరంపరను కొంతమంది ఏఅర్హత లేకున్నా. సామాజిక సేవా దృక్పదం అసలు మచ్చుకైనా కనిపించకున్నా తామెందుకు డాక్టర్లం కాకూడదనుకోవడమే తరువాయి రోజుల్లో కాసులు ఆర్హతగా పెట్టి డాక్టరేట్ పట్టాలను పొందుతున్నారు. వైద్యరంగంలో డిగ్రీలు పొందినవారితో పాటు వివిధ రంగాల్లో వారు చేసిన ప్రయోగాలకు,ప్రతిభకు గుర్తింపుగా ఎంతో కష్టపడితే కాని రాని 'గౌరవ'ప్రదంగా భావించే డాక్టరేట్ పట్టాను పొందుతూ దానికున్న విలువను మంటగలుపుతున్నారు. ఇటీవలి ఈవిష సంస్కృతి కొత్తపుంతలు తొక్కుతూ 'పనికిరానోడు తెచ్చుకుంటే లేంది నేనెందుకు డాక్టర్‌ను కాకూదనుకుంటున్న' వారి సంఖ్య మధిరలో పదుల సంఖ్యను చేరుకుంటున్నదంటే అతిశయోక్తికాదేమో. జనాల దగ్గర చందాలు అడిగి తానే అన్ని చేస్తున్నట్లు స్వచ్చంధ సేవల పేరుతో కొందరు, వినియోగదారుల హక్కుల' సంఘాల పేరుతో కొందరు, మానవహక్కుల' సంఘాల పేరుమీద పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా కనిపించని సంఘాలకు జాతీయస్థాయిలో ఛైర్మన్‌లు మధిరలోనే ఉండడం, మరికొన్ని సంఘాలకు వేలిముద్రగాళ్ళు కూడా జిల్లా పదవుల పేరుతో ప్రచారాలు చేసుకోవడం మధిర కేంద్రంగా విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఈవ్యసనం మీడిమా రంగాన్ని కూడా వాడేసుకోవడం కనీస ఓనమాలు రాని వాడు కూడా రీజనల్‌మేనేజర్లు, జిల్లాస్టాఫర్ల అవతారాలు ఎత్తి ఎంతో అనుభవంతో పాటు జర్నలిజాన్నే వృత్తిగా భావించి సమాజంలో ఉన్న వారినే తీసిరాజంటూ వ్యవహరిస్తున్న 'జీరో'దందా వేశగాళ్ళు కూడా మధిర వాసులే ఎక్కువగా ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో మేధావులు,కళాపోషకులు, సంఘసేవాతత్పరులు లక్షల్లో ఉన్నా వారి దక్కని గౌరవం గుర్తింపును కాసులు పెట్టి కొనుక్కుని 'నిజంగా సాధించిన డాక్టరేట్‌ను, డాక్టర్లను' విలువలేకుండా చేస్తున్న వారిపై చర్యలు లేకపోవడం బాదాకరం.

**కాసులుంటే చాలు 'డాక్టరేట్' :** దేశంలోని పలు రాష్ట్రాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కొన్ని యూనివర్శిటీలు, అంతర్జాతీయంగా నమోదైన కొన్ని సంస్థలు ఇష్టారీతిన డాక్టరేట్లను అందచేస్తున్నాయన్న విమర్శలున్నాయి. రెండు లక్షల నుండి 5లక్షల వరకు ఖర్చుపెట్టగలిగితే చాలు ఏ విద్యా అర్హత లేకున్నా సరే 'సామాజికసేవా' రంగంలో విశిష్ఠసేవలు అందిస్తున్నారంటూ యూనివర్శిటీ స్నాతకోత్సవాన్ని నిర్వహించి మరీ 'డాక్టరేట్' పట్టాలను అందచేస్తున్న సంఘటనలు సభ్యసమాజంలో ఆపట్టాకు ఉన్న గౌరవాన్ని విలువను అంగడి సరుకుగా మార్చుతున్నాయనడంలో సందేహంలేదు. మధిరలో పిల్లికి కూడా రెండుమెతుకులు పెట్టని వాడు కూడా డాక్టరేట్ పట్టాను పొందడం, మరొకరు రూ.2వేలతో పది చీరలను కొని పేదలకు పంపిణీ చేసి సామాజికకార్యకర్తగా డాక్టర్‌కావడం ఇలాంటి ఉదాహరణలు మధిరలో పదుల సంఖ్యకు చేరువకు కావడం విద్యావంతులను మేధావులను అవమానపడేలా చేస్తున్నాయి.

***'కళారంగానికి మాయని మచ్చగా మారుతున్న 'బిరుదులు' :*** కళలకు పుట్టినిల్లుగా రంగస్థల కళాకారుల కల్పవల్లిగా ఎందరో మహానుభావులుగా రంగస్థలంలో తమ కళాతృష్ణను విశ్వవ్యాప్తం చేసి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విశిష్ఠ పురష్కారాలు,నంది లను గెలుచుకుని మధిరకు కళలచరిత్రలో ఒక పేజీని ఉంచారు. కళారంగాన్ని కూడా వదలని కొందరు రూ.3వేలు,5వేలు కొన్నిసంస్థలకు చందాలుగా,ఎంట్రీఫీజులుగా చెల్లించి ఆసంస్థలు చేసే కార్యక్రమాలలో బాగంగా జాతీయస్థాయిలో 'కళారత్న,సేవారత్న, విశిష్ఠసేవారత్న వంటి బిరుదులను అంగట్లో కొనుక్కొని ప్రచారాలు చేసుకుంటున్న నకిలీలకు కేంద్రంగా మధిర మారిందంటే కాసులున్న వాడి పబ్లిసిటి ఏవిధంగా మారిందో చెప్పకనే చెప్పవచ్చు..సోషల్‌మీడియాను ఆసరా చేసుకున్న కొందరు ముక్కుముఖం తెలియని వారిని కూడా సన్మానం చేస్తూ, సన్మానం ఎందుకుచేస్తున్నారో కూడా తెలియని స్థితిలో సన్మానగ్రహీతలు సిగ్గుపడేవిధంగా వ్యవహరిస్తున్న కొంతమంది తీరు 'గౌరవంగా చేసే సన్మానాలకు విలువలేకుండా చేస్తుండడం పరిపాటిగా మారింది. విపత్కర పోకడలకు,వైట్‌కాలర్‌గా అక్రమాలకు పాల్పడే విధంగా 'సమాజహితం'కోసం పనిచేసేందుకు గుర్తించిన సంఘాలమాటున వాటిపేరుతో కొందరు వ్యక్తులు శక్తులుగా మారి చేస్తున్న చిల్లరవ్యవహారాలపై మేధావులు,అధికారులు దృష్టిసారించి నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## సిపిఎం కార్యకర్తకు ఆర్థిక సహాయం



*మధిర,జూలై30ప్రభాతవార్త*

కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్న మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త, హమాలీయూనియన్ నాయకుడు గద్దలయాకోబుకు ఆపార్టీ సీనియర్ నాయకుడు,కౌన్సిలర్ కట్టాగాంధి రూ.16వేల నగదును ఆదివారం అందచేసారు. పార్టీ సానుభూతిపరుల నుండి సేకరించిన ఈనగదుతో పాటు బిఆర్ఎస్‌పార్టీకి చెందిన కాంట్రాక్టర్ కరివేదసుధాకర్ రూ.5వేలను యాకోబుకు అందచేసారు. ఈకార్యక్రమంలో వాసిరెడ్డిసుందరయ్య, పెద్దబ్బాయి,సాంబశివరావు,కృష్ణవేణి తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల నుండి మనల్నిమనం కాపాడుకుందాం

### -మీ కోసం కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్

*మధిర,జూలై30 ప్రభాతవార్త*



ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో సంబవించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు తగిన అవగాహనతో మనల్ని మనం కాపాడుకుందామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్ అన్నారు. ఆదివారం వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్‌లు ఇచ్చిన పిలుపులో బాగంగా 'మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ కొన్ని ఇండ్లలో అపరిశుభ్రత,నీటినిల్వాలు,ఇతర పారిశుద్ధ్య చర్యలపై స్వయంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులను ప్రభలించే దోమల నిర్మూలన లక్ష్యంగా ప్రతిఒక్కరు అవగాహనతో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతించిన గోదావరి యథాతథంగా రాకపోకలు



*అశ్వాపురం,జులై30,ప్రభాతవార్త.*

గత మూడురోజులుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకులేకుండా చేసిన గోదావరి శాంతించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఆదివారం ఉదయం నుండే గోదావరి తగ్గుముఖం పట్టడంతో అమెర్దా-అమ్మగారిపల్లి మరియు రామచంద్రాపురం స్టేజీవద్ద కడియాలబుడ్డి వాగు వద్ద వున్న వరదనీరు వెనక్కి తగ్గడంతో మొండికుంట నుండి ఇరవెండి మీదుగా భద్రాచలం రాకపోకలు యదాతథమయ్యాయి.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక



*అశ్వాపురం,జులై30,ప్రభాతవార్త.*

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మొండికుంటలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు శనివారం రాత్రి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి నివాసంలో ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో అంబటికర్ర శ్రీనివాస్,తాటిపాముల రమేష్,నూతలపాటి వెంకటేష్,తుపాకుల రాము,సంగు సాంబయ్య పార్టీలో చేరారు.వారికి రేగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని విశ్వసించినవారంతా పార్టీలో చేరుతున్నారని,కేసీఆర్ సారధ్యంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు లభిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లు మల్లారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధానకార్యదర్శి మర్రి మల్లారెడ్డి,నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, పార్టీనాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,గొర్రెముచ్చు వెంకటరమణ, పాటి మన్మథరెడ్డి,తూము వీరరాఘవులు,డాక్టర్ బాబు,రామగిరి భాస్కర్,డాక్టర్ బాబు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌కి గుండెపోటు

*మరిపెడ, జూలై30, ప్రభాతవార్త*

కోట్యతండా గ్రామపంచాయతీ సర్పంచ్ తేజావత్ పోరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది.ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు గుండెపోటు వచ్చి అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు ఖమ్మం మమత హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాని ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ సర్పంచ్ చికిత్స పొందుతున్న మమత హాస్పిటల్‌కు వెళ్లి సర్పంచ్ పోరి యోగక్షేమాలను ఆమె కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడోద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట జెడ్పిటిసి శారధరవీందర్ ఉన్నారు.

### గంగమ్మ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి నిధులు కేటాంచాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై 30, ప్రభాతవార్త*



మహబూబాబాద్ పట్టణంలోని గంగమ్మ కమ్యూనిటిహాల్‌కు నిధులు కేటాయించాలని జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మైసనాగయ్య కోరారు. ఆదివారం సంఘం నాయకులతో కలసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, సంఘం గౌరవ అధ్యక్షుడు డోలి సత్యనారాయణ, దేశబోయిన అనిల్, చుక్కల పరమేష్, కనకయ్య, విజయ్‌కుమార్, రాజన్న, సునిల్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మణిపూర్‌లో క్రైస్తవులపై దాడిని ఖండిస్తూ శాంతిర్యాలీ

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 30 - (ప్రభాతవార్త):

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ప్రభుత్వం వెంటనే శాంతిని నెలకొల్పాలని కోరుతూ సీఎస్ఐ కొత్తగూడెం చర్చి ఆధ్వర్యంలో శాంతిర్యాలీ చేశారు. మణిపూర్‌లో కొక్కి తెగకు చెందిన క్రైస్తవ గిరిజనులకు దాడిని నిరసిస్తూ ఈ ర్యాలీ చేశారు. పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ అమరవీరుల స్థూపం నుంచి గణేష్ టెంపుల్ వరకు సాగి మరలా తిరిగి సీఎస్ఐ చర్చికి చేరుకోవడం జరిగింది. అనంతరం విలేఖరుల సమావేశంలో బిషప్ మాట్లాడుతూ... మణిపూర్‌లో జరుగుతున్న దమనకాండను




జోక్యం చేసుకొని శాంతియుత వాతావరణం కల్పించాలినసందిగా ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి తల్లి, గ్రూప్ చైర్మన్ గ్రూప్ సెక్రటరీ పాస్టర్ సెక్రటరీ జాన్ రవీంద్ర, ట్రెజరర్ అల్బ్రస్టర్, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## మణిపూర్ దుర్ఘటన దేశానికే మాయనిమచ్చ

కొత్తగూడెం, జూలై 30 - (ప్రభాతవార్త):




మణిపూర్ దుర్ఘటన దేశానికే మాయనిమచ్చ అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మతచాందసవాదులు అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తుల భరతం పట్టాలని, గిరిజనులు, దళితులు, మైనార్టీలపై దాడులకు పరోక్షంగా ప్రోత్సహిసునతన్న కాషాయ సర్కార్ అని, మణిపూర్ బాధితులకు యావత్ భారత సమాజం అండగా నిలవాలన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాల్సిన బాధనయత నిర్లక్ష్యం చేసిన కేంద్రానిదేనని ఆయన ధ్వజమెత్తారు. క్రిస్టియన్ సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగిన శాంతిర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## వరద బాధితుల సమస్య శాశ్వతంగా పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :



గోదావరి వరద బాధితుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వరద బాధిత పునరావాస కేంద్రాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి కుటుంబానికి రూ.25వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు భారీగా కురిసినందున డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు మండలంలోని గోదావరి ప్రభావిత గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, సర్వర్, సోందె కుటుంబరావు, బాడిష సతీష్, మంగి వీరయ్య, బి.వీరస్వామి, తోట రమేష్, పాయం లక్ష్మయ్య, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై

అశ్వాపురం,జూలై30,(ప్రభాతవార్త):



ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును మణుగూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అశ్వాపురం ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన దొడ్డ తిరుపతిరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## పునరావాసకేంద్రాన్ని సందర్శించిన జెడ్పీ సీఈఓ

పినపాక,జూలై30,(ప్రభాతవార్త):



మండలంలో గోదావరి వరద ముంపుబాధితులకు ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులో వున్న జీవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రాన్ని ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సీఈఓ విద్యాలత సందర్శించారు. బాధితులకు అందిస్తున్న వసతి సౌకర్యాలగురించి తహశీల్దార్ చల్ల ప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులకు నాణ్యమైన భోజనం, తాగునీటి వసతితోపాటు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. అధికారులందరూ అందుబాటులో వుంటూ వరదపరిస్థితిపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేయాలని సూచించారు. వరదలు పూర్తిగా తగ్గేంతవరకు బాధితులు పునరావాసకేంద్రంలోనే వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, రెవెన్యూ, పంచాయతీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం డిస్ట్రిక్ట్ ల్యాబ్ అసోసియేషన్ టీషర్టులు పంపిణీ

ఖమ్మం ప్రభాతవార్త :



ఖమ్మం టౌన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మరియు ఎస్‌సీఆర్ ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం డిస్ట్రిక్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొట్ట మొదటి సారిగా ఖమ్మంలో ల్యాబ్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యూనియన్‌కు ఎప్పుడూ తమ సహాయ సాకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, క్రాంతి కుమార్, లవ కుమార్, వంకాయల నవీన్, సాయి, సన్నీ, మురళి, ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.



# కొత్తగూడెం గడ్డ... గడల అడ్డా...

- మొత్తం మీరే తీసుకున్నారు... కొత్తగూడెం అయినా మాకు ఇవ్వండి
- ఇక్కడి నుంచే పోటీ చేస్తా...
- కేసీఆర్ ఆశీస్సులు ఉంటే ఎమ్మెల్యే అవుతా
- ముషీరాబాద్ నుంచి పోటీ వార్తల్లో నిజం లేదు
- కొత్తగూడెం క్లబ్‌లో జీఎస్ఆర్ ట్రస్టు ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు

కొత్తగూడెం, జూలై 30 - (ప్రభాతవార్త):

"ఖమ్మం ఎటువైపో తెలుసు... పాలేరు దారి కూడా అందరికీ తెలుసు... కానీ మనకు మిగిలింది కేవలం కొత్తగూడెం మాత్రమే... ఇది




బీసీల అడ్డా... దీన్ని కూడా లాక్కోవాలని చూడకండి... మీ కంచంలో మీరే తింటారు.. మా కంచంలో మేమే తింటాము... కానీ మా కంచంలో కూడా మీరే తింటానంటే ఎలా..." అంటూ జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొత్తగూడెం గడ్డ... గడల అడ్డా అంటూ అభిమానులు బిగ్గరగా కేకలు వేస్తూ గడల ప్రసంగంలో సందడి చేశారు. కొత్తగూడెం క్లబ్‌లో జీఎస్ఆర్ ట్రస్టు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడే పుట్టాను... ఇక్కడు చస్తాను.. కేసీఆర్ ఆశీర్వాదం ఉంటే ఎమ్మెల్యేగా గెలిచి ఇక్కడి ప్రజలకు సేవ చేస్తానని, ఆగస్టు 5 నుంచి కొత్తగూడెంలో గడపగడపకు వెళ్తానని అన్నారు. ఎప్పుడు వచ్చామన్నది కాదు... బుల్లెట్ దిగిందా లేదా అన్నట్లు గడల ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను కొత్తగూడెం నియోజకవర్గం నుంచే పోటీ చేయబోతున్నట్లు చెప్పారు. ముషీరాబాద్ నుంచి బరిలో దిగినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా చేసే కార్యాచరణ దిశానిర్దేశం చేశారు. గడప గడపకు గడల తదుపరి కార్యాచరణను ఆయన ప్రకటించారు. వచ్చేనెల 5 నుంచి ప్రారంభం కానున్న గడప గడపకు గడల కార్యక్రమంపై ఆయన పలు సూచనలు చేశారు. నూతన కొత్తగూడెం నిర్మాణం కోసం మనమందరం కష్టపడాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం మార్పు మాత్రమే నా తపన ధ్యేయమని, మరోసారి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో ప్రారంభించబోతున్న గడప గడపకు గడల కార్యక్రమం ప్రారంభం కానుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో, తండాల్లో, పంచాయతీల్లో పట్టణంలోని ప్రతీ వాడవాడలా ప్రజల్లోకి వెళ్లనున్నట్లు గడలప ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, జీఎస్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు ఈ బాంఛాస్ బతుకులు

- రాజ్యాధికారం హక్కుగా సాధించుకుందాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



పాల్వంచ, జూలై 30 - ప్రభాతవార్త: ఒక్కశాతం జనాభా కూడా లేని వెలమ దొరల చేతిలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన దగ్గర నుంచి అధికారం ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని మంచికంటి నగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి అధికారం రాకుండా అడ్డుకుంటుంది ఎవరని ప్రశ్నించారు. బహుజన దృక్పదం, బహుజన వాదానికి సీఎం కేసీఆర్ పూర్తి వ్యతిరేకి అని, రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సముచిత స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితున్ని సీఎంని చేస్తానని, చెప్పడం వెనుక పెద్ద కుట్ర ఉందని, దానికి సాకుగా చూపి అందరినీ తన చెప్పు చేతల్లో పెట్టుకొని రాక్షసానందం పొందుతున్నాడని ధ్వజమెత్తారు. దళితులకు మూడెకరాల భూమి సంగతి అటుంచితే వారికి కేటాయించిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని ఆరోపించారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు మూడు, ఆరు శాతం ఉన్న గిరిజనులకు ఒకటి, 12 శాతం ఉన్న మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, కంపాటి బాబు, చందర్‌రావు, రాధమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా సోనూసూద్ జన్మదిన వేడుకలు

చుంచుపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో రాంనగర్ ఏరియాలో సత్తార్, సోనూసూద్ యూత్ ఆధ్వర్యంలో సోనూసూద్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... సోనూసూద్ కరోనా కష్టకాలంలో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన నిజజీవితంలో హీరో అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో స్టెప్పులేసిన ఎమ్మెల్యే రాములు నాయక్

- ఆటపాటలతో సందడి చేసిన బంజారా మహిళలు

జూలూరుపాడు, జూలై 30 - ప్రభాతవార్త:



బంజారాలు సంప్రదాయ బద్దంగా జరుపుకునే తీజ్ వేడుకలను ఆదివారం మండలంలో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. సాయిరాంతండా పాపకొల్లు గ్రామాల్లో జరిగిన తీజ్ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ స్టెప్పులేసి సందడి చేశారు. గిరిజన మహిళలతో కలిసి ఆయన ఆటపాటల్లో పాల్గొని అందరినీ అలరించారు. గత తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు తీజ్ వేడుకలు జరుపుకున్నారు. చివరి రోజు మొలకెత్తిన బుట్టలను నెత్తిన పెట్టుకొని పురవీధుల గుండా వెళ్లి నిమజ్జనం చేశారు. ఉత్సాహపూరితంగా జరిగిన ఈ వేడుకల్లో గిరిజనులు మహిళలు పిల్లలు తారతమ్యం లేకుండా పాల్గొని సందడి చేశారు. గిరిజన తండాల్లో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. మండలంలోని సూరారం, గుండెపుడి, గంగారం తండా, గాంధీనగర్, మాచినేనిపేట తండా, కొమ్ముగూడెం, తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, బానోత్ విజయబాయ్, పొన్నెకంటి సతీష్‌కుమార్, దుద్దుకూరి మధుసూధన్‌రావు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జలగంను కలిసిన మేరెడ్డి దంపతులు

లక్ష్మీదేవిపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే జలగం వెంకటరావును హైదరాబాద్‌లో మేరెడ్డి జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్కలు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు పంపిణీ చేశారు.

## మణిపూర్ ఘటనపై అఖిలపక్ష నాయకుల ర్యాలీ

ఆళ్లపల్లి ప్రభాతవార్త:



అఖిలపక్షం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ ఎంపీడీఓ కార్యాలయం నుండి ఆళ్లపల్లి మెయిన్ సెంటర్ వరకు రాష్ట్రంలోని క్రిస్టియన్ గిరిజనులు, మైనార్టీ మహిళలపై జరుగుతున్న హింసకాండకు నిరసనగా ఆళ్లపల్లి మండలంలోని అఖిలపక్షం పార్టీల నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న వివిధ చర్చిల పాస్టర్లు సంగస్తుల సమక్షంలో గ్రామంలోని పురవీధుల గుండా శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు రాజకీయ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోమన్ కతోలిక మిషన్ కూరపాటి యాకోబు, పాస్టర్లు అధ్యక్షులు పరమ అశోక్, ఉపాధ్యక్షులు డేవిడ్, సెక్రటరీ వసంతరావు, ఉప సెక్రటరీ ఆంధ్రయ్య, ట్రెజరర్ జాషువా, యానిమేటర్ పరమ ప్రభాకర్, సిస్టర్స్ స్వర్ణ థామరిస్, పాస్టర్ సంగతులు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ కోపరేట్ చైర్మన్ రామయ్య, ఎస్డీ ఆఫీస్, సిపిఐ(ఎంఎల్) నాయకులు బట్టు సురేష్, బత్తిని సత్యం, హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు గురైన ప్రతీ ఒక్కరినీ చేరుకోవాలి

కొత్తగూడెం, జూలై 30 - ప్రభాతవార్త:

అక్రమ రవాణాకు గురైన ప్రతీ ఒక్కరినీ చేరుకోవాలని, ఎవరినీ వదిలిపెట్టవద్దని చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ కోల్ అన్నారు. అక్రమ రవాణా లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, బానిసత్వం కోసం జరుగుతుందని, ప్రపంచ సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ అత్యవసర పరిస్థితులు, అక్రమ రవాణా ప్రమాదాలను పెంచుతున్నాయని, సామాజిక ఆర్థిక అసమానతలు, ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. కోవిడ్ మహమ్మారి అక్రమ రవాణా లక్షణాలను కూడా మార్చిందని, దానిని మరింతగా నెట్టిందని, నేరం అధికారుల దృష్టికి వచ్చే అవకాశం తక్కువగా చేయడం ద్వారా బాధితులకు ప్రమాదాలను పెంచుతుందని, వాస్తవానికి 41 శాతం మంది బాధితులు మాత్రమే తమ కష్టాల నుంచి తప్పించుకోవడానికి తమ సొంత చొరవతో అధికారులను సంప్రదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ఎస్ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు.






## పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

సుజాతనగర్, జూలై 30 - ప్రభాతవార్త:



మణిపూర్ ఘటనపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఏసీఆర్ పాల్ ఆధ్వర్యంలో ఆదివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. సుజాతనగర్ మండల పాస్టర్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో సెంటర్ నుంచి బొడ్రాయి సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. మణిపూర్‌లో అల్లర్లు రేపిన నింధితులను కఠినంగా శిక్షించి చట్టాన్ని అమలు చేయాలని భారత రాజ్యాంగంలో అమలు పర్చిన హక్కులను కాలరాసునతన్న పాలకవర్గాలు నశించాలని, శాంతియుతంగా ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపించే క్రైస్తవుల సంఘాలపై జరుగుతున్న దాడులను ఖండించాలని, కఠినంగా శిక్షించాలని కోరారు. సీహెచ్ పాల్, మార్కు రాజు, డేవీడ్ రాజు, పేతురు, రాజశేఖర్‌బాబు, రాజశేఖర్, మద్దెల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై క్రైస్తవుల శాంతిర్యాలీ

చంద్రుగొండ, జూలై 30 - ప్రభాతవార్త:



మణిపూర్‌లో జరిగిన ఘటనపై పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ క్రైస్తవులపై, మందిరాలపై జరుగుతున్న దాడులు, హింసాకాండ, అరాచకాలు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ అని అన్నారు. క్రైస్తవులు, ముస్లీంలపై దాడులు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని, క్రైస్తవులు, ముస్లీంలకు వేదిస్తోందని, దేశంలో గోవుల పరిరక్షణకు కేంద్రం తీసుకుంటున్న శ్రద్దలో కనీసం ఇసుమంతైనా నేడు మణిపూర్ రాష్ట్ర పరిస్థితుల గురించి తెలుసుకోవడం లేదని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మౌనం వీడి మైనార్టీలకు, ముఖ్యంగా మణిపూర్ క్రైస్తవ ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పాస్లర్టు యేసురత్నం, లాజరస్, ఆంతోనీ, జడ్సన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డుగూడెం పంచాయతీలో పారిశుధ్య పనులు

ఇల్లెందు రూరల్, జూలై 30 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. పలు గ్రామాల్లో సీజనల్ అంటు వ్యాధులు రాకుండా పంచాయతీ సెక్రటరీ మల్లేష్ పలు గ్రామాలను సందర్శిస్తూ పారిశుధ్య కార్మికులతో బ్లీచింగ్‌పౌడర్ నీరు నిలువ ఉండే ప్రదేశాల్లో సందర్శించి నీటి గుంటలు కాలువల్లోకి మళ్లించి శానిటరీ పద్ధతి ద్వారా సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టే చర్యను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.



# ఎన్ఎండీసీ క్రికెట్ ట్రోఫీ ఫైనల్‌లో సింగరేణి

**- సెమీ ఫైనల్‌లో హెచ్ఏఎల్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం**
**- ఈ టోర్నీలో ఓటమి లేని జట్టుగా రికార్డు**
**- ఆగస్టు 6న బెల్‌తో ఫైనల్ మ్యాచ్**



**కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లో ఎనిమిది ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ప్రతిష్టాత్మక ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నీలో సింగరేని కాలరీస్ జట్టు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం హైదరాబాద్‌లోని విజయ్ ఆనంద్ క్రీడా మైదానంలో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో సింగరేణి జట్టు హిందుస్థాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) జట్టుతో తలపడింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హెచ్ఏఎల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 108 పరులు మాత్రమే చేయగలిగింది.
ఓపెనర్ సందీప్ కుమార్ అత్యధికంగా 48 పరుగులు చేశాడు. సింగరేణి జట్టు బ్యాలర్లు జగదీష్ రెండు వికెట్లు, మహేష్ రెండు వికెట్లు, హరికిషన్ ఒక వికెట్‌లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేసి హెచ్ఏఎల్ జట్టును తక్కువ స్కోర్‌కు పరిమితయ్యేలా చేయడంలో సఫలమయ్యారు. వచ్చేనెల 6న ఫైనల్ మ్యాచ్ బీహెచ్ఈఎల్ జట్టుతో ఆడనుంది.



## రహదారిని తక్షణమే అనుసంధానించాలి

**సుజాతనగర్, జూలై 30 – ప్రభాతవార్త:**
సుజాతనగర్ – సీతంపేట గ్రామాలకు కలుపుతూ ఎదుళ్లవాగుపై నిర్మిస్తున్న వంతెనకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అప్రోచ్ రహదారిని అనుసంధానించి రాకపోకలను పునరుద్ధరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. వంతెన పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ పనులు పూర్తి కాలేదని అన్నారు. ఈ వంతెన గుండా నిత్యం అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా రైతులు కూలీలు వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో చుట్టూ తిరిగి రావడం వలన అదనపు భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్ల రమేష్, కొండె కృష్ణ, బచ్చలి కూర శ్రీను, నల్లగోపు పుల్లయ్య, గండమళ్ల భాస్కర్, మీట్యా శంకర్, భూక్యా వీరు, నరసింహారావు, గడ్డం లక్ష్మణ్‌రావు, రావు జనార్ధన్‌లు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగనుందని, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రజావాణి అనంతరం వరదముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు, మంచినీరు సరఫరా తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని, అందరూ సమగ్ర కార్యాచరణ నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ చెప్పారు.

# కాంట్రాక్టు కార్మికులంటే బానిసలు కాదు



**- సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి**

**కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల్ని యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం బానిసలుగా చూస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ విమర్శించారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఎస్సీ కేఎస్ సీఐటీయూ రాష్ట్ర ఆరో మహాసభల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. యాజమాన్యం చట్టాలకు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షతను చూపుతోందని, ఇది ఎంత మాత్రం సరైంది కాదని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ కారోనపరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా వచ్చేనెల 8,9 తేదీల్లో మహాపడావు పేరిట అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట మహాధర్నాలకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ ధర్నాలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞపినత చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సింగరేణి రిటైర్డ్ జీఎం ఆనందరావు, బ్రహ్మాచారీ, విజయగిరి శ్రీనివాస్, సూరం ఐలయ్య, దూలం శ్రీను, డి.వీరన్న, భూక్యా రమేష్, శ్యాం, భాస్కర్, ప్రభాకర్, గద్దల శ్రీను, రాజారావు, వైవీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**చుంచుపల్లి, జూలై 30 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం ధన్‌బాద్‌లో జిల్లా కాంగ్రెస్‌నాయకుడు సునీల్ ఆధ్వర్యంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో 500 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రుద్రంపూర్, ఐటీఐ దగ్గర నుంచి రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్ వరకు భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీతో ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీలో చేరిన వారిని ఆయన అభినందించారు. సునీల్ ఆధ్వర్యంలో మీరందరూ చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీకు ఎవరికైనా ఏ సమస్య వచ్చినా, ఎవరైనా వేరే పార్టీ వారితో ఒత్తుడులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వరరావు, పల్లపు వెంకటేశ్వర్లు, ఆళ్ల మురళి, కల్లేపల్లి రాజు, జలీల్, సిరంగి శ్రీను, శనగ లక్ష్మణ్, మతిన్, కాలం నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారవాణా ఆర్టీసీని కాపాడుకుందాం

**- ఆర్టీసీకి సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**- సీపీఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు**



**కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:**
సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సేవ్ ఆర్టీసీ పేరుతో కొత్తగూడెం శేషగిరి భవన్‌లో సీపీఐ, సీపీఎం, వామపక్ష, కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలో ప్రజలకు సేవ చేస్తూ ప్రజా రవాణా సంస్థగా పేరుగాంచిన ఆర్టీసీని పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని, తెలంగాణ ఏర్పాటు తర్వాత 56 వేల మంది కార్మికులు ఉండగా నేడు అట్టి సంఖ్య 44 వేలకు తగ్గిపుఓయిందని, ఆర్టీసీలో 15 వేల ఖాళీలు ఉండగా ఏ ఒక్కరినీ కూడా రిక్రూట్ చేయడం లేదని అన్నారు. వివిధ కారణాలతో చనిపోయిన ఉద్యోగుల పిల్లలు 1200 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదని, 3500 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా మొత్తం ఆర్‌టీసిన అస్తవ్యస్తం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సీపీఐఎంఎల్ ప్రజాపంధ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగయ్య, ఏఐటీయూసీ నుంచి దమానమలపాటి శేషయ్య, సీపీఎం ఎన్డీ నుంచి లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్‌లు మాట్లాడుతూ… తెలంగాన రాష్ట్ర సాధన సకల జనుల సమ్మెలో ఆర్టీసీ, సింగరేణి, అసంఘటిత, సంఘటిత రంగాల కారిమ్రకులు, ఉద్యోగులు సాగించిన వీరోచితమైన పాత్ర మరువలేనిదని అన్నారు. కార్మికుల కళ్లల్లో నీళ్లు వస్తే వాటిని చేతులతో తుడిచేసానతమని, కాళ్లలో ముల్లు గుచ్చుకుంటే పంటితో పీకేస్తామని, కార్మికులను, ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటావని చెప్పిన సీఎం మాటలు ఇప్పుడు నీటి మూటలేని అని ఎద్దేవచేశారు. ఈ సమావేశంలో కందుల భాస్కర్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, వీరస్వామి, నాగభూషణం పాల్గొన్నారు.

## పల్లా కిరణ్ ఔదార్యం

**-మున్నేరు వాగు వరద బాధితులకు బియ్యం, నిత్యావసరాలు, దుస్తులుపంపిణీ**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న జలగం నగర్, ధంసలాపురం, అగ్రహారం కాలనీ, పద్మావతినగర్, మోతినగర్, బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు మందులు పంపిణీ చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.



## 47వ డివిజన్‌లో వరద బాధితులకు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త ::**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 47వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కమీషన్ మర్చంట్ సతీష్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరెపల్లి శ్వేతా, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మంత్రి పీవే చిరుమామిళ్ళ రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరావు, త్రీటౌన్ యూత్ అధ్యక్షులు మాటేటి కిరణ్, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## మణిపూర్ అల్లర్లను తక్షణమే కట్టడి చేయాలని భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
భరోసా ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్లను తక్షణమే కట్టడి చేసి శాంతిని నెలకొల్పాలని కోరుతూ ఆదివారం ఉద్దాగర్ షాదీ ఖానా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ర్యాలీలో పార్టీలకు అతీతంగా ముస్లీంలు పాల్గొన్నారు. మణిపూర్‌లో క్రిష్టియన్, ఆదివాసీ తెగలపై జరుగుతున్న దాడిని ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి మహిళలను, బలహీన వర్గాలపై మతోన్మాద ఉగ్రవాదుల దాడులు కొనసాగుతున్నాయన్నారు. అమానవీయ ఘటన జరిగిన ప్రపంచం ముందు భారతదేశం తలదించుకునే విధంగా దేశ ప్రగతిని బిజేపీ దిగజారుస్తుందని ఆరోపిస్తున్నారు. మహిళలను గౌరవించలేని వారు దేశాన్ని ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. అధికార మదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రను బిజేపీ చేస్తుందనే అనుమానం కలుగుందన్నారు. రానున్న కాలంలో బిజేపీ అధికారంలోకి వస్తే మణిపూర్ లాంటి దాడులు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. బిజేపీని ఎన్నికల్లో బుద్ధి చెప్పి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి కుటుంబాలకు దూరంగా జీవితం గడిపే సైనికుల కుటుంబంలో మహిళను వివస్త్రను చేసి వీధుల్లో తిప్పడం అనేది బిజేపీ నీఛ రాజకీయాలకు కేరాఫ్ అని దుయ్యబట్టారు.




## మున్నేరు ముంపు బాధితులకు రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి రూ. కోటి ఆర్ధిక సహాయం

### ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్

**ఖమ్మం, జూలై 30, ప్రభాతవార్త ః**
మున్నేరు ముంపు బాధితుల సహాయార్దం రూ. కోటి ఆర్ధిక సహాయాన్ని రాజ్యసభ సభ్యులు డా॥ బండి పార్ధసారథి రెడ్డి అందించినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఖమ్మం నగరం, నగరం చుట్టు పక్కల ముంపుకు గురై నష్టపోయిన వారి సహాయార్దం ఇట్టి మొత్తాన్ని అందించాలని ఆయన అన్నారు. రూ. కోటి కలెక్టర్ అధికార ఖాతాకు ఎంపీ బదిలీచేశారని ఆయన తెలిపారు. రూ. కోటి సహాయానికి ముంపు బాధితులు జిల్లా యాంత్రాంగం తరుపున కలెక్టర్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. గత వరదల సందర్భంలో ముంపు బాధితుల సహాయానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రూ. కోటి ఆర్ధిక సహాయాన్ని ఎంపీ చేసియున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడు అర్ధ శతాబ్ది ఉత్సవాల ఆత్మీయ కలయిక

### ఎందరినో ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దిన తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

### గురు శిష్యుల బృందానికి విలువనిచ్చే విధంగా వేదిక ఏర్పాటు




**తల్లాడ, జులై 30, ప్రభాతవార్త**
గురు శిష్యుల సంబంధాలు కనుమరుగవుతుండగా ఆత్మీయ బంధాలు ఆర్ధిక బంధాలుగా మారి సమాజంలో ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో 50 ఏళ్ళ క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్ధులు సోమవారం అర్ధ శతాబ్ది ఉత్సవ ఆత్మీయ సమ్మేళన ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 1973-74లో పదవ తరగతి పూర్తి చేసుకున్న వారి వయస్సు ప్రస్తుతం 60 సంవత్సరాలకు చేరింది. ఈ పాఠశాలలోనే చదివి ఇదే పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు ఉండగా ఎంతో మంది ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లాడ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు. చదువుల ఒడితో పురుడు పోసుకున్న ఎంతో మంది విదేశాల్లో స్థిరపడి అక్కడ గ్రీన్ కార్డు దక్కించుకోవడమే గాక, మండల వాసులకు ఉపాధి కూడా చూపిస్తున్నారు. పాఠశాలలో చదువుకుని విద్యార్థినీ విద్యార్ధులు విద్య బోధించే గురువులకు గురు శిష్యుల సంబంధాల విషయంలో బంధం విడదీయరానిది. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని సందర్భాల్లో ఉపాధ్యాయ వృత్తికి కొందరు కళంకం తెస్తున్నారు. ఒకప్పుడు బతకలేని బడి పంతులు అనే వారు. ఎందుకంటే ఆయన అప్పట్లో కేవలం ఉపాధ్యాయుడుగానే తన విధులను అంకితభావంతో నిర్వర్తించే వారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఉపాధ్యాయులను బతకనేర్చిన బడి పంతులుగా అభివర్ణిస్తున్నారంటే ప్రస్తుత పరిస్థితుల్లో కొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న తీరు బాధాకరం. కొన్ని సందర్భాల్లో గురు శిష్యులకు తేడా లేకుండా పోతుంది. ఎందుకంటే ఉపాధ్యాయుల్లో కొందరు వ్యాపార ధోరణి అవలంభించటం, విద్యార్ధుల ముందు చులకన భావం చూపించడంతో పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా ఎందరో నిరుద్యోగులకు క్రమశిక్షణ, ఉన్నత శిఖరాలకు ఎదగటం కోసం కృషిచేసిన జిల్లా పరిషత్ ఆవరణ చూస్తే జాలి కలుగుతుంది. మూడు దశాబ్దాల క్రితం వరకు క్రీడా మైదానం, సువిశాల ప్రదేశం, ఐదారు పక్కా గదులతో పాటు విద్యార్ధులు చెల్లించిన ఫీజులతో పూరి గదులతో చదువుకున్నప్పుడు ఉన్న ఆహ్లాదకర వాతావరణం లేకపోవడంతో పాఠశాల వాతావరణం మారిపోయింది. కమీషన్ల కోసం పాఠశాల వాతావరణాన్ని అవహేళన చేసే విధంగా నిర్మాణాలు చేపట్టడంతో నన్నెందుకు బంధిస్తున్నారని పాఠశాల ప్రశ్నిస్తుంది. ఇదే పాఠశాలలో చదువుకున్న కె. రామచంద్రరావు మూర్తి ఆర్టిసిలో టికెట్ కలెక్టర్‌గా ఉద్యోగాన్ని ఆరంభించి అనతికాలంలోనే దానికి గుడ్ బై చెప్పి ఉదయం వార్త, సాక్షి దిన పత్రికలకు ఎడిటర్‌గా పనిచేసి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌కు సీఎం సలహాదారుడిగా పనిచేశారు. అలాగే నూతనకల్‌కు చెందిన నలజాల సూర్యనారాయణ ఐఏఎస్‌గా ఎంపికై గోవా కమీషనర్‌గా పనిచేశారు. 50 ఏళ్ళ క్రితం చదువుకున్న విద్యార్ధులు ఆత్మ సమ్మేళనం పేరుతో కార్యక్రమం నిర్వహించడం కోసం పూర్వ విద్యార్ధులు అనుమోలు బుద్దిసాగర్, వేమిశెట్టి శంకర్‌రావు, ఎన్. సత్యనారాయణ, వి. వెంకట్రామారావు, పి. అమృతరావు, కేతేపల్లి భాస్కరరావు, వేమిశెట్టి నాగన్న, పూనాటి పిచ్చయ్యలు కమిటీ సభ్యులుగా ఏర్పడ్డారు.

**ఆనందంగా ఉంది....**
**అనుమోలు బుద్దిసాగర్, ఆహ్వాన సంఘం చైర్మన్**



50 ఏళ్ళ క్రితం చదివిన తాము గత స్మృతులను గుర్తు చేసుకోవటానికి అర్ధ శతాబ్ది ఆత్మీయ కలయిక పేరుతో కార్యక్రమం నిర్వహించుకుంటున్నందుకు ఆనందంగా ఉంది. దాదాపు 60 మంది పూర్వ విద్యార్ధులు పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన ఐదుగురు గురువులకు సన్మానంతో పాటు పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని బుద్ది సాగర్ అన్నారు.

**ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందా..**
**వి. వెంకటరామారావు, ప్రొఫెసర్**



జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదివిన తాను జూనియర్ లెక్చరర్‌గా సుదీర్ఘ కాలం విద్యార్ధులకు బోధించి, చివరి క్షణాల్లో ప్రొఫెసర్‌గా పదవీ విరమణ పొందానని గుర్తు చేశారు. తన మిత్రుల యోగ క్షేమాలు తెలుసుకోవడం కోసం ఆత్మీయ కలయిక ఎంతో దోహదపడుతుందని భావిస్తున్నా.

**ఏసిపిగా విధులు నిర్వర్తిస్తున్నా....**
**పూనాటి నరసింహారావు, మియాపూర్ ఏసిపి**



తాను ఆనాడు పాఠశాలలో క్రమ శిక్షణతో చదవటం వల్లే ఈనాడు హైద్రాబాద్‌లో మియాపూర్ ఏసిపిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని తాను తన అన్న పూనాటి వెంకటేశ్వరరావు విద్యపై ఉన్న మమకారంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగామని పూర్వ విద్యార్ధులు అర్ధ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించటం శుభపరిణామం అన్నారు.

**పేదరికాన్ని జయించారు...**
**ఎస్‌కె. జబ్బార్, రిటైర్డ్ సిఐ**



మిట్టపల్లికి చెందిన ఎస్‌కె. మహ్మద్ అలీ, ఎస్‌కె. జబ్బార్ సోదరులు పేదరికాన్ని జయించి ఒకరు, ఏసిపిగా పదవి విరమణ పొందగా జబ్బార్ సిఐగా పదవీ విరమణ పొందారు. వీరిద్దరు తల్లాడ పాఠశాలలోనే పదవ తరగతి వరకు చదివారు.

**తెలంగాణ కోసం పోరాడినా ఫలాలు అందలేదు...**
**ఎండి. నవాబ్‌పాషా**



స్థానికంగా పదవ తరగతి చదివిన నవాబ్‌పాషా ఎంఎ డిగా పనిచేస్తూ ఆ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూనే తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులను తెలంగాణ వైపు ఆకర్షితులను చేయటంలో సఫలీకృతం కాగా, తెలంగాణ ఫలాలు మాత్రం ఆయనకు దక్కలేదు. పదవీ విరమణ పొందిన రెండో నెలలోనే మూడు సంవత్సరాల పాటు ఉద్యోగుల సర్వీసును పెంచింది.

**సాఫ్ట్‌వేర్ రంగాన్ని అభివృద్ధికి కృషి : దగ్గుల ప్రభాకర్‌రెడ్డి**



తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదివి ఎంటెక్ పూర్తి చేసుకున్న దగ్గుల ప్రభాకర్‌రెడ్డి అమెరికాలోని సైమాసిస్ కన్సల్టెంట్ కంపెనీ ఏర్పాటు చేసి, మండలంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి స్థాపించిన సైమాసిస్ కంపెనీకి అక్కడి ప్రభుత్వం ఫైవ్ స్టార్ కంపెనీగా గుర్తింపునివ్వడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో తల్లాడ పరిసర ప్రాంతాల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సుస్థిర స్థానం సంపాదించారు. ఆనాడు ప్రభాకర్‌రెడ్డి తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసి, కుటుంబంతో పాటు విద్యార్ధులను కూడా ఉన్నత స్థానాలు అధిరోహించటం కోసం కృషి చేశారనడంతో సందేహం లేదు.




## ఓపెన్ కాస్ట్ గనుల్లో వర్షపు నీటిని పంపుల ద్వారా బయటకు పంపాలి

**-యంత్రాలు నడిచేలా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, జులై 30 :*

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని ఓపెన్ కాస్ట్‌లోకి చేరిన వర్షపు నీటిని పంపుల ద్వారా బయటకు పంపాలని సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించి పీకే ఓసీ-2, పీకే ఓసీ-4, మణుగూరు ఓసీలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా క్వారీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గనుల్లో వర్షపు నీటిని డిపార్టుమెంటు, ఔట్ సోర్సింగ్ ద్వారా బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గనుల్లో రోడ్డు మరమ్మత్తులు పటిష్టంగా చేపట్టాలని, క్వారీల్లోకి వెళ్లి బొగ్గు బయటకు తీసుకువచ్చే భారీ వాహనాలకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలన్నారు. వర్షాకాలపు అన్ని రకాల ఆటంకాలు ముందస్తు జాగ్రత్తలతో అధిగమిస్తూ బొగ్గు సరఫరా చేయాలన్నారు. నిరంతరం బీటీపీఎస్‌కు బొగ్గు సరఫరా కొనసాగించాలని అందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన ఏరియా అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్ అన్నదాన వితరణ

*మణుగూరు రూరల్,జూలై 30 ప్రభాతవార్త:*




లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెండ్స్ మణుగూరు ఆధ్వర్యంలో సపిఎంజెఎఫ్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదినం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మణుగూరు సురక్షా బస్‌స్టాండ్ సమీపంలో 150మంది నిరుపేదలకు లయన్స్ లెజెండ్స్ సభ్యులు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కుడితిపూడి కృష్ణ కిషోర్,సెక్రటరీ నెట్టం రాధాకృష్ణ,అసిరి నాయుడు,ఎంజెఎఫ్ లయన్ నాదెండ్ల ముత్యాలరావు,ఎంజీఎఫ్ లయన్ డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ గంటా రమేష్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలో అన్ని సౌకర్యాలు

**-జడ్పి సిఈవో విద్యాలత**

*మణుగూరు రూరల్,జూలై 30 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గోదావరి ముంపు బాధితులను జడ్పి సిఈవో విద్యాలత ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పునరావాస కేంద్రంల్లో ముంపు బాధితులకు భోజన,వసతి సౌకర్యంతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా భోజనం, త్రాగునీరు, వసతులు పరిశీలించి, ముంపు బాధితులతో సౌకర్యాల గురించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఈవో మాట్లాడుతూ.. ఇప్పుడే ఇండ్లకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని,ముంపు తొలగి, గోదావరి శాంతించేవరకు పునరావాస కేంద్రం ఉంటుందన్నారు. వర్షాల నేపథ్యంలో ఇండ్లలో క్రిమికీటకాలు,విష సర్పాలు చేరవచ్చని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాధితులకు వైద్య పరిక్షలు నిర్వహించారు. కేంద్రం పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని,భోజనం.సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. మణుగూరు తహశీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వర్‌రావు,ఎంపిడివో చంద్రమౌళి, ఎంపివో వెంకటేశ్వర్లు,రెవిన్యూ,మున్సిపల్,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 30 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్టీ, ఎస్సీ హాస్టల్స్ నందు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల డాక్టర్ శివకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది రాంప్రసాద్, విజయ, సుమ, రవి, లక్ష్మీ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన పీఆర్ ఉద్యోగులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 30 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జిల్లా పంచాయతీరాజ్ సబార్డినేటర్స్ ఉద్యోగులు కలిసి వినతి పత్రం అందజేశారు. కారుణ్య నియామకాల్లో కొత్తగా నియమితులైన ఆఫీస్ సబార్డినేటర్స్ కొన్ని సంవత్సరాలు ఉన్నత విద్యా అర్హతలు కలిగి ఉండి కూడా జూనియర్ అసిస్టెంట్ పోస్టు కొరకు వేచి చూడటం జరుగుతుందని తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 30 :*



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు పట్టణంలో ఉచిత షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో షుగర్, బీపీ ఉన్న రోగులను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, వన్నం కృష్ణమోహన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై

*పినపాక,జులై30,ప్రభాతవార్త*



మండల పరిధిలోని బోటిగూడెం పంచాయతీలోని తిర్లాపురం వలస గొత్తికోయ గ్రామానికిచెందిన మడివి కమల కుటుంబ కలహాల నేపథ్యంలో శనివారం పురుగుమందు సేవించింది. ఆమె పరిస్థితి విషమించగా, విషయం తెలుసుకున్న ఏడూళ్ళబయ్యారం ఎస్సై నాగూల్ మీరాఖాన్ బాధితురాలిని హుటాహుటిన 108లో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడంతో ఆమె ప్రాణాపాయం నుండి బయటపడింది. బాధిత మహిళపట్ల ఎస్సై చూపించిన మానవత్వాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో అన్నదానం

*అశ్వాపురం,జులై30,ప్రభాతవార్త.*



ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబూరావు జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో ఆదివారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలోని వృద్దులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గాజుల పూర్ణచ ంద్రరావు,సెక్రటరీ మీరాహుస్సేన్ మాట్లాడుతూ బాబూరావు జన్మదినం సందర్భంగా సామాజికసేవలో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం,పర్యావరణ పరిరిక్షణకోసం మొక్కలు నాటామని, లయన్స్‌క్లబ్ సేవలు ప్రపంచవ్యాప్తంగా ఆపన్నులకు చేరువ అవుతున్నాయన్నారు. పరోపకారం వల్ల జీవితంలో ఆత్మసంతృప్తి అభిస్తుందన్నారు. డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ కముజు చంద్రమోహన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు,ట్రెజరర్ ఆడవాళ్ళ నాగేశ్వరరావు ఆశ్రమ నిర్వహకురాలు షెహనాజ్ బేగం వృద్దులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం

*పినపాక,జులై30,ప్రభాతవార్త.*

గోదావరి వరదల నేపథ్యంలో ఆదివారం మండలంలోని ముంపుప్రాంతాలలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండలంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎల్చిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే రహదారి పూర్తిగా ధ్వంసం కాగా రహదారిని పరిశీలించారు. వరదల కారణంగా కోతకు గురైన పోట్లపల్లి గ్రామపరిధిలోని చెక్ డ్యాంను పరిశీలించారు. ముంపు ప్రాంతాల రైతులకు ప్రభుత్వం ప ంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,మండల నాయకులు ఉడుముల రవీందర్‌రెడ్డి,కస్తూరి లింగయ్య,నవ్వతి శ్రీను, గుట్టయ్య, కొమరం రాములు,సాంబయ్య,సమ్మయ్య,పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.



# వెంకట్ గౌడ్‌తోనే తమ ప్రయాణం

**- స్పష్టం చేసిన ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌తోనే తమ ప్రయాణం కొనసాగుతుందని ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు స్పష్టం చేశారు. ఆదివారం కాలనీలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో వెంకట్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. గతంలో ఈ వార్డులో గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు తన మద్దతుతోనే గెలిచారని, తనకు మద్దగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా తన మద్దతుదారులే గెలుస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గెలిచిన వారు వార్డుల అభివృద్ధికి పనిచేశారే తప్ప వారి స్వార్థ ప్రయోజనాలకు పని చేయలేదన్నారు. ఆపదలో ఉన్న వారికి అండదండగా దండు సారయ్య నిలుస్తున్నారని,



ఆయనను రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రజల మద్దతులో మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిపిస్తామని, ఆర్అండ్ఆర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు తన హయాంలో రూ.120 కోట్లు నిధులు తీసుకొచ్చామని ఆ నిధులతోనే గడిచిన అభివృద్ధి పనులు ఇంకా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం ఏనాడు పాకులాడలేదని



పట్టణంలోని 24 వార్డుల్లో తనకు ప్రజాబలం ఉందన్నారు. ఆ బలమే తనను ఏమి చేయాలో నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు దండు సారయ్య, మేకల నాగేశ్, బొల్లి రాజు, వెంకటేశ్, బన్నీ, శేఖర్, ఉప్పరి సమ్మయ్య, మేకల లక్ష్మి, షాహిన్, ముంతాజ్, రాంబాబు, మడత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



ఇల్లెందు మున్సిపల్ కమీషనర్ పి.కుమారస్వామి ఇల్లెందు పట్టణానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. గుండాల మండలంలో వరద ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ కొద్దిసేపు ఇల్లెందులో ఆగారు. ఆ సందర్భంగా ఆయన కలిశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రాంతంలో లింగన్న 4వ వర్ధంతి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ప్రతిఘటనోద్యమ దళపతి, ఆదివాసి ముద్దుబిడ్డ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పూనెం లింగన్న 4వ వర్ధంతిని ఇల్లెందు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొమరారం, రామృష్ణాపురం, ఎల్లాపురం, కోటన్ననగర్, గ్రామాల్లో వర్ధంతి సభలు, ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు, డివిజన్ తుపాకుల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణిలు పాల్గొని మాట్లాడారు. లింగన్నను 2019 జులై 31న పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి



చంపారని అన్నారు. ఆయన ఆదివాసీ, గిరిజన పేదల సమస్యలపై, వారి హక్కులపై అలుపెరగని పోరాటాన్ని నిర్వహించారని కొనియాడారు. లింగన్న చూపిన ప్రతిఘటన పోరాటంలో ప్రజలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ తెలంగాణ రీజినల్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్వహించిన వర్ధంతి సభలలో డివిజన్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, బొగ్గారపు సంగయ్య, ఎట్టి నరసింహారావు, గొగ్గెల రాజు, జోగాకాంతారావు, చింత నరసింహారావు, పూనెం కోటన్న, బొగ్గారపు రాజు, రామిశెట్టి నరసింహారావు, జటంగి వెంకన్న, తొగర సామేల్, కన్నయ్య, వాంకుడోత్ మోతీలాల్, జోగా కృష్ణ, మాలు, ప్రవీణ్, ధర్మయ్య, రాజేశ్వరి, రాణి, సురేష్, పొట్టయ్య, రమేష్, పగడయ్య, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

## పురపాలక సంఘ సమావేశం వాయిదా

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు పురపాలక సంఘ సమావేశం సోమవారం జరగాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు కమీషనర్ పి.కుమారస్వామి తెలిపారు. కౌన్సిల్ సమావేశం విషయాన్ని కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు గమనించాలని తెలిపారు.

## పేదల గుడిసెల తొలగింపును అడ్డుకున్న జెడ్పీ ఛైర్మన్



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ఇల్లెందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో గత ఆరు నెలల క్రితం నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ఎంపీడీవో ఆదేశంతో తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని వెనక్కు పంపి నిరుపేదలకు అండగా జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య నిలబడ్డారు. ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది కూల్చేందుకు రావడంతో స్థానికులు తెలిపిన సమాచారంతో అక్కడికి వెళ్లి సిబ్బందిని వెనక్కి పంపించి వారికి అండగా ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి పాయం స్వాతి, ఎంపీటీసీ మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ప్రసన్నకుమార్‌యాద్, పాయం ఆంజనేయులు పాల్గొన్నారు.

### వరద ముంపు ప్రాంత ప్రజలను

# అన్ని విధాలా ఆదుకుంటాం : కలెక్టర్

*గుండాల, జులై 30 ప్రభాతవార్త :*
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మండలంలో ఆదివారం కలెక్టర్ సుడిగాలి పర్యటన చేసారు. ముంపుకు గురైన ప్రజల వద్దకు వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరద ముంపుకు గురైన గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలకుండా ఫీవర్‌సర్వే నిర్వహించాలని వైద్యాధికార్లను ఆదేశించారు. దెబ్బతిన్న ఇళ్ళు, వంతెనలు, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహనను పరిశీలించారు. మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. మొద్దులగూడెం వద్ద కిన్నెరసానిపై వంతెన, సాయనపల్లి-గుండాల మల్లన్నవాగుపై వంతెనకు ఇరువైపులా దెబ్బతిన్న రహదారి మరమ్మత్తులు తక్షణమే చేయాలని ఇంజనీరింగ్ అధికార్లను ఆదేశించారు. వరద ముంపుకు గురైన నష్టాలపై నివేదికలను అందజేయాలని రెవెన్యూ అధికార్లను ఆదేశించారు. వారంలో రెండు రోజులు డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలని పంచాయితీ అధికార్లకు ఆదేవించారు. ఎక్కడైనా అంటువ్యాధులు ప్రబలితే తక్షణమే అత్యవసర సేవలు అందించాలని వైద్యశిభిరాలు నిర్వహించాలని చెప్పారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల



అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు, డిపివో రమాకాంత్, ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, తసీల్దార్ నాగదివ్య, తదితరులు పాల్గొన్నారు.

**వరద ముంపు కుటుంబాలను ఆదుకోవాలి :**



**ఆవునూరి మధు**
భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జడ్‌పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యంలు వినతి పత్రాన్ని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలకు అందజేసారు. ఇళ్ళు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం ఇళ్ళ మంజూరి చేయాలని ప్రతి, మొక్కజొన్న పంటల నష్టాన్ని అంచనావేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతులు వేసుకున్న విద్యుత్ లైన్‌ల మరమ్మత్తులు ప్రభుత్వమే చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆలేఖలో పేర్కొన్నారు.

## టీడీపీ నాయకురాలు గురువమ్మ మృతి



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ఇల్లెందు పట్టణంలోని 21వ వార్డు స్టేషన్ బస్తీ నివాసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బండ్ల గురువమ్మ ఆదివారం మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలియగానే పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, పట్టణ అధ్యక్షుడు పాలమాలు బాలకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేష్‌బాబులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి సానుభూతి తెలుపుతూ కొంత ఆర్థిక సహాయం చేశారు. గురువమ్మ పార్టీకి చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆమె లేని లోటు తీర్చలేనిదని వారు కొనియాడారు.

# ఎర్రజెండా ముసుగులో భూదందా

**-పార్టీ పెరుచెప్పి భూములు కబ్జా చేస్తున్న నాయకులు-551/1 సర్వే నెంబర్ ప్రభుత్వ ఆర్డర్ భేఖాతర్**

*మహబూబాబాద్, జూలై30, ప్రభాతవార్త*
మహబూబాబాద్ జిల్లాలో ఎర్రజెండా ముసుగులో కొందరు నాయకులు భూదంధాలకు పాల్పడుతున్నారు. మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన ఎర్రోజు పద్మ తన భర్తపేరు సత్యనారాయణ(లేట్) మీద మహబూబాబాద్ పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో ఉన్న 551/1 సర్వే నెంబర్‌లో 200గజాల(ప్రొసిడింగ్ నెం.బి/7991/98) భూమిని 1998సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టాచేయించి ఇచ్చినట్లు ఎర్రోజు పద్మ తెలిపారు. ఆర్ధిక పరిస్థితి నేపథ్యంలో ఇల్లు నిర్మించుకోలేక చుట్టూ కంచె వేసి డబ్బులు వచ్చాక ఇళ్ల నిర్మించుకుందామనుకున్నానని, కొన్నిరోజుల తర్వాత ఇటీవల అట్టి స్థలాన్ని పరిశీలించగా అట్టి స్థలంలో ప్రభుత్వ ఉద్యోగి అయిన బానోత్ రాంజీ తండ్రి మంగ్య ఇతను అట్టి భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించాడని పద్మ ఆరోపించింది. దీంతో అతన్ని ప్రశ్నించగా ప్రభుత్వ ఉద్యోగి నాకు అమ్మాడని తెలిపారు. అదేవిధంగా అతన్ని మందలించగా నాకు ఎర్రజెండా పార్టీకి చెందిన వారు నాకు విక్రయించారని తెలిపడంతో నేను వారిని నా ఇంటి స్థలాన్ని మీరు ఎవరు విక్రయించాడానికి అని ప్రశ్నించగా వారందరు కలసి నన్ను బెదిరించి చంపుతామని హెచ్చరించారని ఆమె కుమారుడు ఎర్రోజు అశోక్ ఆరోపిస్తున్నాడు. అంతేగాకుండా నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో మాకు పార్టీ అండ ఉందని వారు హెచ్చరించినట్లు ఆమె పెర్కొంది. ఇప్పటికైనా ప్రభుత్వం అట్టి స్థలంపై విచారణ చేపట్టి అందులో ఇల్లు నిర్మించిన ప్రభుత్వ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని నా భూమిని నాకు ఇప్పించాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను వేడుకుంది.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



*గార్ల, జులై30 ప్రభాతవార్త:*
ఎడతెరిపి లేకుండా కురిసిన భారివర్షాలకు పాఖాలయేటి పరివాహక ప్రాంతాలలో వందలాది ఎకరాల పంటపోలాలు నష్టపోయారని నష్టపోయిన రైతాంగానికి పంటనష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధి ఏటిపరివాహక ప్రాంతాలలోని పంటపోలాలను పార్టి రాష్ట్రకమిటి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వరద ప్రవాహానికి పంటపోలాలలో పంటలకు వీలుకాకుండా ఇసుకమేటవేసిందన్నారు. మండల వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను సర్వేచేసి అంచనా వేయాలని, నష్టపోయిన ఎకరాకు 50వేల చోప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలను ఉచితంగా అందజేయాలని కోరారు. గతంలోని భ్యాంకు రుణాలను మాఫిచేసి కొత్తరుణాలను అందజేయాలని, జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాలలో రైతులు నష్టపోయారని తక్షణం జిల్లా వ్యాప్తంగా నష్టపరిహారం చెల్లించాలని లేనియెడలా జిల్లా వ్యాప్తంగా పార్టి ఆద్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగం లోకేష్, సింగు రమేష్, చంటి, నాగేష్, గుండా సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, సిరమర్తి వెంకన్న, తదితరులున్నారు.

## దామోదర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నాగమణి



*గార్ల, జులై30 ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాద్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ మహిళా నాయకురాలు, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ఇల్లందు నియోజకవర్గ సినియర్ నాయకులు సూరపురెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం నాయకులు డాక్టర్ రామచంద్రనాయక్, మండల నాయకులతో కలిసి లింగాల గ్రామంలోని ఆయన సొంతనివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్బంగా నియోజకవర్గం, మండల పార్టి వ్యవహారాలను అడిగి తెలుసుకొని ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టిని మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా కృషి చేయాలని ఈసందర్బంగా దామోదర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మండల బిసిసెల్ నాయకులు కొనకంచి రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు గోదాల మోహన్‌రెడ్డి, కొణతాల సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎబ్లాక్ అద్యక్షులు భీముడు, మండల యూత్ నాయకులు నవీన్, శ్రీనివాస్, బయ్యారం మండల యూత్ అద్యక్షులు చాట్ల సంపత్, తదితరులున్నారు.

## టిపిసీసీ ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా వెంకట్‌నాయక్

*మహబూబాబాద్, జూలై30, ప్రభాతవార్త*



టిపిసీసీ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన గుగులోతు వెంకట్‌నాయక్‌ను టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. వెంకట్ నాయక్ గతంలో మానుకోట గ్రామపంచాయతీ గుమ్ముడూరు వార్డుమెంబర్‌గా, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శిగా, పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు చేపట్టాడు. వెంకట్‌నాయక్ సేవలను గుర్తించి కాంగ్రెస్‌పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసినందున ఏఐసీసీ ఆదివాసి జాతీయ చైర్మన్ శివాజిరావ్ మోగే ఆదేశాల మేరుకు డాక్టర్ బెల్లయ్యనాయక్ నియమించాడు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి ఆహర్నిశలు కృషిచేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ అభ్యర్థి గెలుపుకోసం తనవంతు కృషిచేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన టిపిసీసీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

*డోర్నకల్,జూలై30, ప్రభాతవార్త*
మండలకేంద్రంలోని మున్సిపాలిటిలో చైర్మన్ వీరన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ పలుఅంశాలపై చర్చించి అమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. ప్రజాఅవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయాలని ఆదేశించారు. వానాకాలం దృష్ట్యా విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఏఈ కిరణ్‌కు సూచించారు. తాగునీటి సమస్య ఉతప్పన్నం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, వైస్‌చైర్మన్ కోటిలింగం, కమీషనర్ మున్వర్‌అలీ, తహశీల్దారు స్వాతిబిందు, డిఈ భద్రునాయక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సేవలో కరోనా టీమ్ బ్రదర్స్



*దమ్మపేటరూరల్,జులై 30 ప్రభాతవార్త :*
తాము పేదలే ,కానీ మరొక పేదవానికి సహాయం చేయగలిగే మనసున్న ధనవంతులు. అందుకే వారిని కరోనా టీమ్ బ్రదర్స్ అని కొందరు ముద్దుగా పిలుచుకుంటారు. ఒక సాధారణ కుటుంభంలో జన్మించిన ఆ యువకులు మండలంలో ఏమి చేస్తున్నారు...? వివరాలను పరిశీలిస్తే మండలానికి చెందిన హిందూ,ముస్లిం,క్రైస్తవ యువకులు ముగ్గురు కలిసి ఒక జట్టుగా ఏర్పడి అనాధలకు,వృద్దులకు, అభాగ్యులకు, అసహనంగా ఉన్న బలహీనులకు ఆర్ధికంగా చేయూతనందించి గొప్ప కార్యాలను చేశారు. కరోనా సమయంలో ఎవరైనా వ్యక్తి మృతిచెందితే దగ్గరకు కూడ వచ్చే పరిస్థితి లేని ఆ రోజుల్లో కరోనా కిట్స్ ధరించి ఎందరికో ఖనన కార్యక్రమం స్వయంగా ఆ ముగ్గురే చేశారు. అనాధలుగా ఉన్న వారు మృతి చెందినా, లేక నిరుపేదలు మృతి చెందిన ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ఖర్మకాండలు ,అంత్యక్రియలు జరిపేవారు. వీరికి ఏమైనా ఆస్తిపాస్తులు ఉన్నాయా ..? అంటే ఏమీ లేదు ఒకరిది చిన్న చికెన్ షాపు, ఒకరు సన్నకారు రైతు, మరొకరు సాదారణ పౌరుడు, వీరు ముగ్గురు కలిసి పలు సేవా కార్యక్రమాలను చేస్తూ పలువురి అభినందనలు అందుకుంటున్నారు. ఆ ముగ్గరే అజీమ్, అబ్బులు, కుమార్.

### పంచాయతీ కార్మికులకు అన్నసంతర్పణ :

గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులకు ఒక రోజు అన్న సంతర్పణ చేశారు. కష్టపడి సంపాదించుకున్న దానిలో ముగ్గరు కలిసి కొంత నగదును కూడబెట్టి తోటివారి ఆకలిని ఒకపూట తీర్చారు. అజీమ్ మాట్లాడుతూ కరోనా కష్టసమయంలో రాత్రి పగలు తేదా లేకుండా తమతోపాటుగా పంచాయితీ వర్కర్లు కూడా శ్రమను అందించారని అన్నారు. వీరి సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరి సేవలను చూసిన మరికొంతమంది యువత వీరితోపాటుగా సహకారం చేయడానికి ముందుకు వస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

## రామాలయ నిర్మాణానికి రూ. 50వేల సాయం



*కురవి, జూలై30, ప్రభాతవార్త*
మండలంలోని తట్టుపల్లి గ్రామంలో రామాలయ నిర్మాణానికి రూ.50వేల ఆర్ధిక సాయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి వైస్‌చైర్మన్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోతు నెహ్రునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన దేవాలయాలు నిర్మించుకోవాలని, దేవాలయాల నిర్మాణాలకు నావంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రజలు, దేవుళ్ల దీవెనలతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. సహాయ సహకారాలు అందించిన నెహ్రునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపి వారివెంట కొనసాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలునాయక్, శ్యామల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, మాలోతు హరిలాల్, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు గుగులోతు బిక్కునాయక్, ఆదం, రాందాస్, చందులాల్, సురేష్, గుగులోతు నవీన్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఊటవాగుకు సోలార్ వెలుగులు

**-చీకటి నుండి వెలుగుకు వచ్చిన ఆదివాసీ కుటుంబాలు-ఎస్ఐ చొరవతో గివ్ సంస్థ సహకారం**
**-ఆదివాసీ కుటుంబాలకు సోలార్ కిట్ అందజేస్తున్న ఎస్ఐ సంస్థ ప్రతినిధులు**

*కారేపల్లి, జూలై 30, ప్రభాతవార్త :*
మానవసేవే మాధవసేవ అనే నానుడిలో ఆదివాసీ కుటుంబాల అవస్థలను అవగాహన చేసుకుని ఆ కుటుంబాలకు తన వంతు సహకారం అందివ్వాలని కారేపల్లి ఎస్సై పి రామారావు దృఢ సంకల్పంతో చేసిన కృషి ఫలితంగా స్వచ్ఛంద సంస్థ సహకారంతో నేడు ఆదివాసీ నివసిస్తున్న ఊటవాగు ప్రాంతంలో 26కుటుంబాలకు సోలార్ వెలుగులు అందుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా గుత్తికోయ కుటుంబాలు నివసిస్తున్నారు. విద్యుత్ సౌకర్యం లేక చీకటిలోనే దీపాలతో నివసిస్తున్న ఆ కుటుంబాలు ఇబ్బందులను తెలుసుకుని ఎస్సై రామారావు సింగరేణి సంస్థ దృష్టికి తీసుకెళ్ళగా వారి సహకారంతో 3సోలార్ దీపాలను ఏర్పాటు చేయగలిగారు. అయితే రాత్రి సమయాల్లో



ఆదివాసీ కుటుంబాలు సరైన వెలుతురు లేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యుఎస్ఏలో గల గివ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు తెలపడంతో రూ. 50వేలు వ్యయంతో 26కుటుంబాలకు 3బల్బులతో కూడిన సోలార్ దీపాల సెట్‌ను సమకూర్చారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై రామారావు మాట్లాడుతూ.... ఆదివాసీ గూడెంలోని గిరిజనులు విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో ఉంటుండగా నెలరోజుల క్రితం సింగరేణి సంస్థ సహకారంతో 3సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అక్కడ ప్రతి గుడిసెకు సోలార్ విద్యుత్ దీపాలు అందించాలని తెలపడంతో గివ్ సంస్థ ప్రతినిధి సత్య రాపెల్లి యుఎస్ఎ దృష్టికి తీసుకువెళ్ళి దాదాపు రూ. 50వేల వ్యయంతో 26సోలార్ దీపాలు అందించినట్లు తెలిపారు. మారుమూల ఆధివాసీ గుడెంలో వెలుగులు నింపేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన గివ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఈ సంస్థ ఆధ్వర్యంలో ఊటవాగులో చిన్న పిల్లల కోసం బ్రిడ్జి స్కూల్ ప్రారంభించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. అనంతరం 26కుటుంబాలకు 3బల్బులతో కూడిన సోలార్ దీపాల సెట్ అందించారు. ఈ కార్యక్రమంలో గివ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పీవీ అరుణ్, రంగు శివ, పరుశురామ్, గుడెం పెద్ద కుంజం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి ప్రమాదంలో కల్వర్టు

**- హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన పంచాయతీ - ఆర్ అండ్ బి శాఖ పట్టించుకోదా..?**

*కారేపల్లి, జూలై 30, ప్రభాతవార్త :*
రహదారి పరిస్థితి అధ్వాన్నంగా ఉందని కల్వర్టు దగ్గర ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ పంచాయితీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి శాఖ మాత్రం పట్టించుకోని దుస్థితి గత 3రోజులుగా కురుస్తున్న భారీ వర్షం ఫలితంగా మాదారం , కారేపల్లి రహదారి మార్గంలో మల్లన్నగూడెం సమీపంలోని మూలమలుపు వద్ద కల్వర్టు ప్రమాదకరంగా మారింది. వరద కోత ప్రభావంతో బీటీ రహదారి కింద మట్టి కొట్టుకుపోవడంతో వాహనాల



రాకపోకలకు తీవ్ర విఘ్నాతం కలుగుతుంది. ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతుండడంతో పాటు ఈ మార్గం మండల అదికారులు వివిధ గ్రామాలకు వెలుతున్న కల్వర్టును గూర్చి పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ మార్గాన్ని పర్యవేక్షించాల్సిన రహదారులు భవనాల శాఖాధికారులు ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా...? అనేది చర్చనీయాంశంగా మరింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కల్వర్టు మరమ్మత్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్ధానికులు కోరుతున్నారు.

# నిండుకుండలా చెరువులు కుంటలు

*కారేపల్లి, జూలై 30, ప్రభాతవార్త :*
వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగరేణి మండలంలో వాగులు, కుంటలు, చెరువులు నిండుకుండలా మారటంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీసు, రెవిన్యూ మండల ప్రజా పరిషత్ అధికారులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. మండలంలోని ప్రధాన చెరువులు, కుంటలు పూర్తి స్ధాయి నీటిమట్టంతో అలుగులు





పోస్తున్నాయి. ఆయా గ్రామ పంచాయితీలలో చెరువులలో గుంటల పర్యవేక్షణ నిమిత్తం అన్ని గ్రామాల్లో చాటింపులు వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గేటు కారేపల్లి సమీపంలోని సంఘం కుంట వరద ప్రభావానికి తెగిపోవడంతో ఖమ్మం అడిషనల్ కలెక్టర్ సందర్శించి తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వరి నాట్లు ముమ్మరం చేశారు. కాగా ఈ వర్షాల వల్ల మెట్ట పంటలకు భారీగా నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. ప్రధానంగా మిర్చి సాగు



చేసేందుకు నారు పోసిన రైతులు ఆర్ధికంగా నష్టపోయారు.




## జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*కారేపల్లి, జూలై 30, ప్రభాతవార్త :*
జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది శిభిరాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల, కార్మికుల పట్ల చిన్నచూపుగా చూస్తుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 11వ వేతన సంఘం సిఫారసు ఇవ్వాల్సిన రూ. 19వేలు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. ప్రతిసారి రూ. 500లు, రూ. 1000లు బిక్షం వేసినట్లు పెంచి, మనసున్న మారాజులం అని గొప్పలు చెబుతున్నట్లు విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు ప్రమాదభీమా అమలు చేసి పనిభారం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల నాయకులు ఎస్‌కె హుస్సేన్, అజ్మీరా , హేమచంద్, బోళ్ళ కొమరయ్య, గౌతమ్, కోటి, మోహన్‌రావు, సుక్కు యాదగిరి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు అండగా ఉండాలి



*వైరా,జులై30,ప్రభాతవార్త:*
ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు అండగా ఉండటానికి ప్రభుత్వాలతో పాటుగా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని లయన్స్‌క్లబ్ విడిజి2 నంబూరు మధు, పిడిజి డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా వైరాలోని ఇందిరమ్మ కాలనీ నందు, వరద ప్రాంత ప్రజలను పరామర్శించి వారికి లయన్స్‌క్లబ్ వైరా వారి ద్వారా ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. అనంతరం పలుచోట్ల మొక్కటు నాటారు. ఈ కార్యక్రమంలో యు.శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో అల్లర్లు అరికట్టాలి

*వైరా,జులై30,ప్రభాతవార్త:*
వైరాలో మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హింసాత్మక సంఘటనలకు నిరసనగా ఫాస్టర్ల ఐక్య కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ల సంఘం నాయకులు డేవిడ్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ మణిపూర్



రాష్ట్రంలో క్రైస్తవులపై మహిళలపై హింసాత్మక సంఘటనలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కులాలపై రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైరాలోని పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ బి.స్టీవెన్సన్, ప్రేమ్‌సన్, ఇశ్రాయేలు, డేవిడ్, కోటయ్య, ఎహెస్కేల్, భాస్కర్‌రావు, సుధాకర్, గొల్లమందల నోవా, కొన్నేలు, తిమోతి, అయినాల శ్రీనివాసరావు, ఫాస్టర్లు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**హాజరుకానున్న ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి**

*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ హైస్కూల్‌లో 1973-74 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఖమ్మంలోని గ్రాండ్ గాయత్రీ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వానకమిటీ సభ్యులు అనుమోలు బుద్దిసాగర్, కె.భాస్కర్‌రావు, నంబూరి సత్యనారాయణ,పునాటి పిచ్చయ్యలు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, ఆనాటి గురువులు సత్య నారాయణ, దామోదరప్రసాద్, రామానుజచార్యు లు, నారాయణరెడ్డి, చిమ్మపూడి శ్రీరామమూర్తిలను సన్మానించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్య క్రమానికి ఆనాటి బ్యాచ్ విద్యార్థులు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కె.శంకరావు, రమేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



*సత్తుపల్లి, జూలై 30, ప్రభాతవార్త:*

వర్షాకాలం సీజన్ ప్రారంభమైన దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రజలను కోరారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఆదివారం చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత సిబ్బంది ఆధ్వర్యంలో వార్డులోని పలు వీధులను పరిశీలన చేశారు. వార్డులోని పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. డ్రైనేజీలలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని రోడ్ల సైడ్ పెంచిన పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించారు. దోమలను నివారించడానికి మలాథియా మందును స్ప్రే చేయించారు. గత వారం రోజుల పాటుగా ఎడతెరపిలేకుండా కురిసిన వార్షాల ప్రభావంగా పల్లపు ప్రాంతాలలో నీరు చేరి ప్రజలకు ఆటంకం కలిగే విధంగా ఉన్న ప్రాంతాలను చైర్మన్ మహేష్, కమిషనర్ సుజాతలు పరిశీలించి అట్టి నీటి తొట్టెలలో ఉన్న నీటిని కూడా సిబ్బందిచే తొలగిస్తున్నారు. జవహర్‌న గర్ కాలనీలోని రోడ్లకు గుంతలు పడిన ప్రాంతాలను మట్టి పోయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేపట్టారు. వారితో మున్సిపల్ కౌన్సిలర్ అద్దంకి అనీల్ ఉన్నారు.

## బీరప్ప దేవాలయానికి నిర్మాణానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బీరప్ప దేవాలయం (యాదవుల గుడి) నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దేవాలయ కమిటికి రూ. 25 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపాలిటి చైర్మన్ కూసంపూడి మహేష్, కొర్లగూడెం సొసైటి చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి, కమిటి సభ్యులు దేవర మల్లేష్, మాయరి రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలచ్చతండాలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండాలో మంచినీటి బోరుకు ఆదివారం మరమ్మత్తు పనులు నిర్వహించారు.చేతి పంపు గత 3రోజులుగా పనిచేయకపోవడంతో సర్పంచ్ అజ్మీర అర్జనా, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌ల సారథ్యంలో మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, గ్రామస్తులు, యువకుల సహకారంతో రిపేరు పనులను నిర్వహించి నీటి సమస్యను తొలగించారు.ఈ కార్యక్రమంలో అజ్మీర శివ నాయక్, పాప్యానాయక్, గుల్ల,రవి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారపు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా



*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన జగ్గారపు వెంకటాచారి ఇటీవల మృతిచెందగా ఆదివారం జరిగిన వారి దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై వెంకటాచారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మాదిరాజు అన్నంరాజు, మర్సకట్ల బాలశౌరి, నరుకుళ్ళ అప్పారావు, దొడ్డా శ్రీనివాసరావు, మచ్చా వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, బాణోత్ బాలాజీ నాయక్, తాళ్ళూరి నరసింహారావు, వేమిరెడ్డి మోహన్‌రెడ్డి, గుర్రాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ అవార్డుకు ఎంపికైన ఇస్నేపల్లికి సన్మానం



*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన సామాజిక కార్యకర్త ఇస్నేపల్లి శ్రీనివాస్ బుద్ధ అవార్డుకు ఎంపిక కాగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా, యనమలకుదురు సెంటర్లో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన బాడిశ లక్ష్మి అనే మహిళకు చేయూతగా నిలిచినందుకు అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు అయిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ బాధ్యులు హైకోర్టు న్యాయవాది బి. అయ్యప్ప, అరుణాచలం, అమరావతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి,కిరణ్,శిరీష,కిరణ్‌కుమార్,రవీంద్ర,చక్రవర్తి పాల్గొన్నారు.

## తల్లాడలో పీరీల ఊరేగింపు



*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*

తల్లాడలో మొహరం పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు పీర్లను ఊరేగించారు. త్యాగానికి ప్రతీయ అయిన మొహరంను ఘనంగా జరుపుకోగా పీర్ల ఊరేగింపు కోఆప్షన్ సభ్యుడు షేక్ ఈసుబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

## కల్లూరు ఆర్డిఓగా అశోక్ చక్రవర్తి

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*



కల్లూరు ఆర్డిఓగా అశోక్ చక్రవర్తి సోమవారం విధుల్లో చేరనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ఓగా పనిచేసి, బదిలీల్లో కల్లూరు ఆర్డిఓగా రానున్నారు. మొన్నటివరకు పనిచేసిన సూర్యనారాయణ కోదాడకు బదిలీ అయిన విషయం తెలిసిందే.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి

*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*



2023 రైతు భీమా పాలసీకి సంబంధించి రైతులు ధరణి పోర్టల్ ద్వారా ధృవీకరించిన పట్టాదార్ పాస్‌బుక్ పొందిన రైతులు తమ దరఖాస్తులను జనవరి 5 వరకు సంబంధిత ఏఈఓలకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ తెలిపారు. కొత్తగా భీమా పొందే రైతులు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లు అందజేసి, నమోదు చేయించుకోవాలని కోరారు.




## ఆహార పొట్లాలు అందజేత



*పెనుబల్లి, జులై 30, ప్రభాతవార్త*

అభయ లైన్స్ క్లబ్ వియం. బంజర్ ఆధ్వర్యంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు పిఎంజెఎఫ్ జన్మదినం సందర్భంగా వంగా ముత్యాల బంజర్ అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో 200 మందికి ఆహార పొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మేడా రామారావు, వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల నరసింహారావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ చైర్మన్ చలమాల నరసింహారావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ గుణగంటి లక్ష్మీనారాయణ, జక్కంపూడి రాజేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, వర్దెబోయిన నాగేశ్వరరావు, కాపు హరిబాబు, మేకతొట్టి కాంతయ్య, బెల్లంకొండ సత్యం తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చలువాది నగేష్ ఆధ్వర్యంలో అధ్యక్షులు దారా సురేష్ అధ్యక్షతన ఆదివారం కల్లూరు సెంటర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, గంగుల నారాయణరావు పుట్టిన రోజు సందర్భంగా కల్లూరు పట్టణంలోని రిక్షా కార్మికులు, ఆటో డ్రైవర్లకు, దూర ప్రయాణీకులకు 200 మందికి అన్నదానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. వివాహ వార్షికోత్సవాలు, పుట్టిన రోజులు సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు నిరుపేదలకు అవసరమైన కార్యక్రమాలు చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. నిరుపేదలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేసే విధంగా ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రాయల సత్యనారాయణ, గంగుల నారాయణరావు, ఇందోజు రమేష్, కిన్నెర ఆనందరావు (ఆర్టిసి), గుర్రం శ్రీనివాసరావు, రాయల నాగేశ్వ రరావు, కొప్పారపు నరసింహారావు, సౌమ్య మెడికల్ బస్విరెడ్డి పాల్గొన్నారు.

## కరెంటోళ్ళు కాపాడండి...ప్రమాదం నుండి రక్షించండి...



*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*

కల్లూరు శివారు ఖాన్‌ఖాన్‌పేట గ్రామంలో బానోత్ జగదీశ్వరి ఇంటిపై నుండి వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించి ప్రమాదం నుంచి రక్షించాలని, ఇంటి పై భాగం నుంచి తీగల నుంచి విద్యుత్ సరఫరా అవుతుండటంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. సమీపంలోని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోని వినియోగదారులు విద్యుత్ వైర్లను మార్చి ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు. చిన్న పిల్లలు ఆడుకునే సమయంలో ఒకేసారి తీగకు తగలటంతో ఆ వెంటనే కర్రతో కొట్టడంతో ప్రమాదం తప్పిందని కుటుంబీకులు తెలిపారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ వైర్లను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

# కామేపల్లిలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుత భారీ ర్యాలీ

కామేపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
మండల కేంద్రమైన కామేపల్లిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవసోదరులు ఆదివారం శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. మెయిన్ రోడ్డు సెంటర్‌లో జరిగిన సభలో వారు మాట్లాడుతూ... మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలను క్షీణించిపోయాయని వాటిని



కాపాడటంలో అక్కడి పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆరోపించారు. మహిళలపై రోజు రోజుకు ఆకృత్యాలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, నిత్యం క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. తక్షణమే పాలక ప్రభుత్వాలు వాటిని అరికట్టాలని, మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం చేయి చేయి పట్టుకొని మానవహారం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు రెవరెండ్ ప్రతాప్, అబ్రహం, కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్, ఎన్నమాల శ్యాంసుందర్, విజయ్‌కుమార్, విజయరాజ్, ఏసుదాస్, రాజన్న, సుధాకర్, అబ్రహం, జెల్లా దేవమణి, రమేష్, ఎలీషా, డానియేలు, ఎస్తేరమ్మ, సంఘ పెద్దలు, మహిళలు, యువ్వనస్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.




## 35వ రోజుకు చేరిన పార్టు టైమ్ స్వీపర్‌ల దీక్ష



నేలకొండపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరసన నిరాహారదీక్ష ఆదివారం నాటికి 35వ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన నిరాహారదీక్షకు అనాసాగరం గ్రామ మాజీ సర్పంచ్ చిలకబత్తిన వీరబాబు తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు పి.నర్సింహారావు, జి.రాంబాబు, ఎస్‌కే.లాలు, బి.రాములు, బాల్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు పిలవకపోవడమే ప్రభుత్వ దుష్ట రాజకీయం

### నాయకులను చర్చలకు పిలిచి జీపీ

### కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కామేపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
గ్రామ పంచాయితీ కార్మికుల పోరాటం క్షుద్ర రాజకీయం కాదని, బతుకు తెరువుకోసం ఉద్యోగ భద్రత కోసం చేస్తున్న పోరాటమని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్‌లు అన్నారు. ప్రభుత్వమే క్షుత్రత్వం, కుటిలత్వం ప్రదర్శిస్తూ 25రోజులుగా 50వేల మంది కార్మికులు సమ్మె చేస్తున్నా పట్టించుకోకుండా ఉందని, ముందు ఎర్రబెల్లి, ముఖ్యమంత్రి వెంటనే కార్మిక నాయకులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత 25రోజులుగా గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కామేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షకు, కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలియజేసి వారిని ఉద్దేశించి మాటా పాట పాడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కార్మికుల పట్ల చిన్న చూపుగా చూస్తున్నదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కానీ,



11వ వేతన సంఘం సిఫారసు కానీ ఇవ్వాల్సిన 18వేలు లేదా 19వేలు కనీస వేతనం ఇవ్వడం లేదని అన్నారు. రూ.500లు రూ. 1,000లు బిక్షం వేసినట్లు పెంచి మనస్సున్న మారాజులం అని గొప్పలు చెప్పుకుంటున్నదని, కేసీఆర్‌ది గొప్ప మనస్సు అని గొప్పలు చెప్పుకోవడం కాదు. చట్టం అమలు చేయడం కార్మికులకు కావాలన్నారు. అది వారి హక్కు అలాగే వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రమాద భీమా అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, కనీస చర్చలు జరపని ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను వదిలి గౌరవ ప్రధంగా సమ్మెను పరిష్కరించాలని, చట్ట ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, గ్రామ పంచాయితీ కార్మిక జేఏసీ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లికార్జునరావు, శీలపాక శేషయ్య, వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పుల దశరథ్, వీరు, అజ్మీర రమేష్ నాయక్, నవీన్, కన్నెబోయిన హనుమంతరావు, పెరుగు శ్రీను, భక్తీయా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతీరాం, రామా, సురేష్, వంశీ, భాషా, వెంకన్న, తిలక్, సర్వయ్య, సంపత్, బి కృష్ణ, రాందాస్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల



నేలకొండపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
కొర్లగూడెం గ్రామంకు చెందిన బచ్చలకూరి ప్రసాదు, సీతారావమ్మల కుమారుడు వివాహ వేడుకలకు ఆదివారం టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు హజరై నూతన వధూవరులు బచ్చలకూరి శ్రీకాంత్, భార్గవిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు, హఫీజుద్దీన్, గుగులోత్ మోహన్, బెల్లంకొండ కిరణ్, పల్లెబోయిన శ్రీనివాస్‌యాదవ్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ టీపీకి గుండ్ల రమేష్ గుడ్ బై కాంగ్రెస్‌లో చేరిక



కామేపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిల సమక్షంలో వైటీపీ ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్, సోషల్ మీడియా కన్వీనర్ గుండ్ల రమేష్ ఆదివారం కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవుండ్ల రామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రెడబోతు గోపిరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, పెంజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, గార్ల ఎంపీటీసీ సభ్యులు నాగమణి, గార్ల మండల కాంగ్రెస్ నాయకుడు వెంకటరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, గోవిందరాల యూత్ నాయకుడు మాలోత్ బావ్‌సింగ్, తాళ్ళగూడెం పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకటనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



కామేపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):
పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని కామేపల్లి ఇన్‌చార్జీ సర్పంచ్ అజ్మీర అర్జున, 2వ సంతకం దారుడు ,ఇన్‌చార్జీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మణ్‌రావు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్ కోరారు. కామేపల్లి, గోపాలపురం, కొత్రతండా, పెద్దలచ్చతండాలో ఆదివారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహించారు. ఇటీవల భారీ వర్షాలు కురవడంతో ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జేవీఎస్ సూచనల మేరకు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులకు ఇరువైపుల బ్లీచింగ్ చల్లారు. మంచినీటి వనరులను శుద్ధి చేశారు. మురికి నీటి గుంటలను తొలగించారు. అదే విధంగా వరద నిల్వ నీటిని కూడా కూలీల సహకారంతో తొలగించారు. .ఆరోగ్యమే అభివృద్ధికి మూలాధారమన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలను పాటించి వాటి బారిన పడకుండా ఉండి ముందుకు సాగాలని కోరారు. అనంతరం పంచాయితీ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కొమ్మినేని సత్యనారాయణ

కామేపల్లి, జూలై 30 (ప్రభాతవార్త) :



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ నియామకపు పత్రాన్ని అందజేశారు. సత్యనారాయణ నియామకం పట్ల తెలుగు తమ్ముళ్ళు, రైతులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ఎన్నికల్లో విజయసాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని సత్యనారాయణ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, పార్లమెంట్ అధ్యక్షులు రామ్‌చందర్‌కు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్వాసితులు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**



భద్రాచలం ప్రభాతవార్త: ఇప్పుడిప్పుడే పరిస్థితులు సాధారణ స్థితికి వస్తున్నాయని, అధికారులు పంపే వరకు ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం రాత్రి అభ్యుదయ భవన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరి ఆదివారం రాత్రి 8 గంటలకు 50 అడుగులు ఉన్నట్లు చెప్పారు. వరద క్రమేపీ తగ్గుతున్నదని చెప్పారు. ఎగువ నుండి వరద, అలాగే వర్షాలు తగ్గుముఖం పట్టినందున రానున్న రెండు రోజుల్లో వరద తగ్గిపోతుంది, కాబట్టి తిరిగి ఇండ్లకు వెళ్లడానికి అవకాశమున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వరదల వల్ల తప్పనిసరి పరిస్థితిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. ఏదేని అస్వస్థతకు గురైన వారికి తక్షణమే వైద్య సేవలు అందించేందుకు అన్ని పునరావాస కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రాల్లో నిరంతరాయ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ముంపు కుటుంబాల వివరాలు, ఎంత మంది ఉన్నారు నమోదు రిజిస్టర్ పరిశీలించారు.



## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి పునరావాస కేంద్రాన్ని భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య సందర్శించి, సుభాష్ నగర్ కాలనీ ముంపు ప్రాంత ప్రజలను పరామర్శించారు. ఈ సందర్భంగా భోజన సమయానికి హాజరై, వారికి భోజన వసతులపై పూర్తిగా అధికారులతో రివ్యూ చేసి భోజనాలు స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఉన్నటువంటి ముంపు బాధితులు ఎమ్మెల్యే దృష్టికి భోజన నాణ్యత బాలేదని తెలియజేయగా, అడిషనల్ కలెక్టర్‌కి, తహసిల్దార్‌కి వెంటనే నాణ్యమైన భోజన సదుపాయాన్ని సమయానికి కల్పించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బంధం శ్రీనివాస్ గౌడ్, బలుసు సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్, బొంత రమణ, సరెళ్ల వెంకటేశ్, పందాల సరిత, దేవకీ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల పట్ల కేసీఆర్ నిర్లక్ష్య ధోరణి వీడాలి



**-పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

భద్రాచలం/బూర్గంపహాడ్ ప్రభాతవార్త: వరద ముంపు బాధితుల పట్ల కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విచారకరమని అధికార యంత్రాంగం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన బాధితులను ఆదుకోవాలని బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితులను పరామర్శించడం మనోధైర్యాన్ని ఇవ్వాలని జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించాలని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 8 బీజేపీ బృందాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి సుధాకర్‌రెడ్డి బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, కుంజా సత్యవతితో కలిసి పర్యటించారు. బూర్గంపహాడ్ ముంపు ప్రాంతాలను పరిశీలించి, బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని పునరావాస బాధితులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గోదావరి తీర ప్రాంతంలో వరదలతో ప్రతిసారి ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల పట్ల కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఎత్తైన ప్రాంతాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో 9 సంవత్సరాల పాలన గడుస్తున్న నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరమన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ ప్రాంత నిర్వాసితులతో పునరావాస కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు తమకు సరైన భోజనం వసతి కల్పించడంలో తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. శాశ్వత ప్రాతిపదిక మీద ఆలోచన చేసి కరకట్ట నిర్మించకపోవడం వల్ల భద్రాద్రి వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగా కిరణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సీతారాం నాయక్, ఎర్రం రాజు బెహరా, యడ్లపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, మానుకోట పార్లమెంట్ కన్వీనర్ మునుగు శ్రీనివాసరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోనేరు నాగేశ్వరరావు, పినపాక అసెంబ్లీ కన్వీనర్ ఉన్నం భిక్షపతి, మొరంపల్లి బంజర సర్పంచ్ దివ్యశ్రీ, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు సాయి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగబాబు, భద్రాచలం పట్టణ అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించిన సిఐ



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో అధిక వర్షాలు, వరదలు కారణంగా గత నాలుగు రోజులుగా గోదావరి అతివేగంగా ప్రవహించడంతో బూర్గంపహాడ్ నుండి వేలేరు వెళ్లే మార్గంలోనే కొల్లు చెరువు వద్ద భారీ కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్డుని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ పరిశీలించారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో వాహనదారులను ఆపి జాగ్రత్తలు చెప్పారు. వాహనదారులు చివరికి రాకుండా ఇసుక బస్తాలతో హద్దులు పెట్టారు. రాత్రి వేళల్లో వాహనదారులు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా చూసుకోవాలని స్థానిక ఎస్ఐ రాజకుమార్‌కి సూచనలు చేశారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ నాగబిక్షం పాల్గొన్నారు.



# ఇప్పటి వరకు గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపని అసమర్థ రాష్ట్ర ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చేసి చూపిస్తాం**

**-మాజీ పీసీసీ అధ్యక్షులు వీ.హనుమంతరావు**

భద్రాచలం, ప్రభాతవార్త : గోదావరి వరదల దృశ్య భద్రాచలం పట్టణం గోదావరి కరకట్ట స్లూయిస్ లాకులు, గిరిజన అభ్యుదయ భవనంలో ఏర్పాటు చేసిన గోదావరి ముంపు వాసుల పునరావాస కేంద్రాన్ని భద్రాచలం శాసనసభ్యులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు, ఐఎన్‌టీయూసీ సెక్రటరి కొత్త సీతారాములు ఆదివారం సాయంత్రం సందర్శించారు. భద్రాచలం పట్టణం ప్రతి వర్షాకాలంలో ముంపు భారిన పడకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించి భద్రాచలం పట్టణ ముంపు భారీ నుండి కాపాడే ప్రయత్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని వచ్చిన వెంటనే భద్రాచలం పట్టణానికి శాశ్వత పరిష్కారం చేసి చూపిస్తామని, ఇదేవిధంగా ముంపు ప్రాంత వాసులు అందరికి కూడా స్థలాలను కేటాయించి ఇళ్ళు నిర్మాణానికి చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, అడబాల వెంకటేశ్వర్లు, బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, దేవకీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**-పాల్వంచ సీఐ వినయ్‌కుమార్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ సూచించారు. ఆదివారం లక్ష్మీపురం సెంటర్‌లో ప్రధాన రహదారులై ఉన్న వ్యాపారస్తులు, గృహ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. సీసీ కెమెరాల సహాయంతో తెలంగాణ పోలీసులు ఎన్నో జటిలమైన దొంగతనాలు, హత్యలు, కిడ్నాపులు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, హిట్ అండ్ రన్(రోడ్డు ప్రమాదాలు) తదితర కేసులను చేదించడమే కాక నేరస్తులను పట్టుకుని కోర్టు ద్వారా శిక్షలు పడేలా చేయడం జరిగిందన్నారు. ప్రతి షాపు యజమాని ఇది ఒక బాధ్యతగా గుర్తించి తమ తమ షాపులలో బయటికి కనిపించేలా రెండు, షాపు లోపల రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్, స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.